## స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు




16లో.. స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 30, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# నిర్లక్ష్యం ఖరీదు..
# నిండు ప్రాణమా..?







2లో..




**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త :** ఆటవిక అనాగరికంలో మగ్గుతున్న అడవి బిడ్డల బాగోగులపై దృష్టి సారించాల్సిన ఐటీడీఏ అధికారులకు చిత్తశుద్ధిలోపిస్తోంది. గిరిజన గూడేలలో కూడు,గూడు,గుడ్డ వంటి అవసరాల తర్వాత విద్య, వైద్యం, విద్యుత్ వంటి కనీస అవసరాలు తీర్చడానికి ఐటీడీఏ అధికారులు మీన వేషాలు లెక్కిస్తున్నారనే గిరిజనుల ప్రశ్నలకు సమాధానమే లేదు. అ.. ఆ ల ఓనమాలు కోసం గిరిజన బిడ్డలకి నేటికీ మెరుగైన విద్యావవస్థ అందని ద్రాక్ష లాగే ఉంది..

- కోరం చరణ్ ఆరోగ్య పరిస్థితి పై అలసత్వం వహించిన ఉపాధ్యాయులపై చర్యలు ఉండవా..?
- గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గిరి బిడ్డల ఆర్తనాదాలు పట్టవా..?
- గిరిబిడ్డల ఆరోగ్య పరిస్థితులపై పట్టింపు లేని గిరిజన సంక్షేమ శాఖ..?
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ప్రతిరోజు రికార్డు చేస్తున్నారా...?
- పర్యవేక్షణ లోపమే... విద్యార్థి మరణానికి శాపమా?
- ఐటిడిఏలో ఎన్ని నిధులు వున్నా ఉపయోగం సున్నా..?
- గిరిబిడ్డ వైద్యానికి అందని ఐటిడిఏ నిధులు..?
- ప్రతి ఒక్క గిరిజన సంక్షేమ పాఠశాలను పీవో విస్తృత తనిఖీ చేయాలి..



## మంచినీటి చెరువు కలుషితంపై కొనసాగుతున్న
# నిరసనలు



**కలుషితానికి కారణమైన పౌల్ట్రీ హెచరీస్‌ను మూసివేయాలని ధర్నా**

**పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధమైన ప్రజలు**

రాయపర్తి, ప్రభాతవార్త : కొన్నేళ్లనుం రాయపర్తి మండల ప్రజలకు తాగునీరు అందించిన మంచినీటి చెరువు కలుషితమై ప్రజలకు తాగునీరు కరువైపోయింది. దీంతో మండల ప్రజలు, యువత మంచినీటి చెరువు కలుషితానికి కారణమైన శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హెచరీస్‌ను మూసివేయాలని కోరుతూ పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలతో ఆందోళనకు పూనుకున్న వైనం ఆదివార రాయపర్తిలో నెలకొంది. ఈసందర్భంగా గ్రామ ప్రజలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

16లో..

## ములుగుల అక్రమాలకు ఆజ్యం పోస్తున్న సివిల్ సప్లై అధికారులు?



2లో...

- టెక్నికల్ టెండర్‌కు పేజీ నెంబర్‌లు ఇవ్వని వైనం
- అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకే రిజైండర్‌లు
- అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ?
- జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని టెండర్‌ను రద్దు చేసి, రీ టెండర్ చేపట్టాలి

ములుగు, ప్రభాతవార్త : ములుగు జిల్లా సివిల్ సప్లై డిఎం ధాన్యం రవాణ వాహన టెండర్‌లలో జరిగే అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. నిబందనల ప్రకారం టెండర్‌లను వేసిన బిడ్డర్‌కు కేటాయించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.




# నిర్లక్ష్యం ఖరీదు.... నిండు ప్రాణామా...?



మొదటిపేజీ తరువాయి

లక్షలు వెచ్చించి కార్పొరేట్ చదువులు కొనలేని గిరిజన బిడ్డల లక్ష్యాలు... నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో గిరిబిడ్డల లక్ష్యాలు నీరుగారుతున్నాయి. గిరిజనులు తమ బిడ్డలు చదువుకొని బాగు పడతారని ఆశతో తమ బిడ్డలను సుదూర ప్రాంతంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివిస్తూ ఉన్నారు. కానీ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యపు విధానాల కారణంగా గిరిజన బిడ్డలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైపోతున్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల పై గిరిజనులకు నమ్మకంపోయేలా విధులు నిర్వహిస్తున్న ఆ శాఖ అధికారుల తీరు పై తల్లి తండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పర్యవేక్షణ లోపం,అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలిగొందని ఆదివాసీ విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బకట్ల శ్రీకాంత్ ఆవేదన చెందారు..తమ బిడ్డలు విద్యావంతులు కావాలని గంపెడాశలతో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తే.. వార్డెన్లు, హెచ్ఎంల భాధ్యతారాహిత్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొందనే తల్లిదండ్రుల గుండె పగిలే హృదయ విదారకరోధనకు జవాబు చెప్పేది ఎవరని ప్రశ్నిస్తున్నారు.

ఇలాంటి సంఘటనే ములుగు జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఇంచర్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుందని దబ్బకట్ల శ్రీకాంత్ తెలిపారు. పదవతరగతి చదువుతున్న కోరం చరణ్ తీవ్ర జ్వరంతో బాధ పడుతూ శుక్రవారం మరణించింది పాఠకులకు విదితమే...వివరాలలోకి వెళ్తే రాజన్నపేట గ్రామం కన్నాయిగూడెం మండలానికి చెందిన కోరం చరణ్ గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఉండడంతో పాఠశాల యాజమాన్యం కోరం చరణ్ తండ్రీకి చరవాణిలో తెలపడం జరిగింది.దీనీతో తండ్రి తన కొడుకుని వరంగల్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళేక్రమంలో పరిస్థితి మరింత విషమించడంతో మార్గ మధ్యలో చనిపోవడం జరిగిందని బాధిత తల్లి తండ్రులు ఆదివాసీ విద్యార్థి సంఘం వద్ద కడుపు తమ కోతను వెలిబుచ్చారు.ఇలాంటి సంఘటనలు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో నిత్య కృత్యం కాకుండా ఐటిడిఏ పీవో పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

**గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలల పై అధికారుల నిర్లక్ష్యమే కారణమా..?**

ఐటిడిఏ అధికారులు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల గురించి పట్టించు కోలేదనే ప్రధాన ఆరోపణ ఆదివాసీ సంఘాలు చేస్తున్నాయి. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు రాత్రి పూట స్థానికంగా ఉండడం లేదనే విమర్శలు అనేకం వ్యక్తం అవుతున్నాయి.అయినప్పటికీ గురుకుల పాఠశాలల పైన గురుకులం అర్ సి ఓ దృష్టి పెట్టక పోవడంతోనే గురుకుల పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులు చనిపోతున్నారని ఆదివాసీ సంఘాలు మండి పడుతున్నాయి.గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధ పడుతూ ఉంటే పాఠశాల యాజమాన్యం మెరుగైన వైద్యం చేయించకపోవడమే..ఈ మరణానికి కారణం అని తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారు.గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,పాఠశాల యాజమాన్యపు నిర్లక్ష్యపు ధోరణి కనబడుతోంది.గిరిజన మంత్రి సొంత జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడంతో ప్రజల్లో నుండి అసహనం వ్యక్తం అవుతోంది.గురుకుల పాఠశాలల్లో ఎక్కడ చూసిన పారిశుద్యం లోపం కనిపిస్తూ ఉన్నదనే ఆరోపణలు ఉన్నాయి.గిరిజన విద్య,ఆరోగ్యం పై ప్రాజెక్టు అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి..విద్యా విభాగాన్ని ప్రక్షాళన చేయాలనీ ఆదివాసీ విద్యార్థి సంఘం కోరుతుంది.

**గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలల్లో అపరిశుభ్రతే కారణమా..?**

కోట్లాది రూపాయలు వెచ్చించి గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉన్నట్టు ప్రభుత్వాలు చెప్తూ ఉన్నాయి.కానీ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర వసతి గృహాల్లో శుభ్రత లేమి స్పష్టంగా కనిపిస్తూ ఉన్నది.విద్యార్థుల టాయిలెట్స్,వాటర్ సమస్యలు,పాఠశాల శుభ్రత సమస్యలు నిత్యకృత్యం అయ్యాయి.విద్యార్థుల సమస్యల పై ఎన్నడూ పర్యవేక్షణ చేయని గిరిజన సంక్షేమ శాఖ అర్ సి ఓ అంటూ విద్యార్థి సంఘం ఆరోపిస్తోంది. కాని పర్సెంటేజిల లెక్కలతో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు,అర్ సి ఓ నిత్యం లెక్కలు వేసుకుంటారని ఆదివాసీ విద్యార్థి సంఘం ఆరోపిస్తోంది. గురుకుల పాఠశాలల్లో అపరిశుభ్రతతో దోమలు సైర విహారం చేస్తున్నాయి.దోమల బెడదతో విద్యార్థులు అనారోగ్యం పాలై పోతున్నారు.దోమ తెరలు పంపిణి చేస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండే అవకాశం ఉన్నది.కొన్ని వసతి గృహాల్లో విద్యుత్తు సౌకర్యం కూడా లేక ఫ్యాన్లు కూడా లేకపోవడంతో దోమ కాటుకు గురి అయి నిత్యం జ్వరాల భారిన పడుతున్నారు.గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ప్రతిరోజు ఏఎన్ఎంతో పరీక్షలు జరిపి, ప్రతిరోజు వారి ఆరోగ్య పరిస్థితిని రికార్డు చేయవలసి ఉన్నా ఆ దిశగా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి.జ్వరం తీవ్ర స్థాయి చేరుకున్నాక...ఉపాధ్యాయులు చేతులెత్తుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.జ్వరం ఏక్కువ అయ్యాక తల్లి తండ్రులకు చరవాణి తో తెలియపర్చి..సెలవు చీటీ రాయించుకొని ఇంటికి పంపిస్తున్నారనే విమర్శలు వున్నాయి..ఇలాంటి నిర్లక్ష్య విధానమే ఇంచెర్ల గురుకుల పాఠశాలలో జరిగిందని దబ్బకట్ల శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిర్లక్యపు ఉపాధ్యాయులపై, గిరిజన సంక్షేమ శాఖ అధికార యంత్రాంగం,ప్రాజెక్టు అధికారి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**విద్యార్థులను తల్లిదండ్రులతోనే పంపాలనే నిబంధనలు పట్టవా...?**

గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలురను తమ తల్లిదండ్రులతోనే పాఠశాల దాటి బయటికి పంపించాలని కఠిన నిబంధనలు ఉన్న గురుకుల పాఠశాల యాజమాన్యం ఆ నిబంధనలు తుంగలో తొక్కి కోరం చరణ్ అనే విద్యార్థికి జ్వరం వచ్చిందని అతని తండ్రికి చరవాణిలో తెలియజేసి, వారి దూరపు బంధువుతో బయటికి పంపించడం నిబంధనలకు విరుద్ధం కాదా అని ఆదివాసి విద్యార్థి సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. అతనికి అనారోగ్యమే లేకపోతే అప్పటికప్పుడు హుటాహుటిన కోరం చరణ్ తండ్రికి చెరవానిలో సమాచారం అందజేసి వారి దూరపు బంధువుతో బయటికి పంపించాల్సిన అత్యవసర పరిస్థితి ఏమిటనే విద్యార్థి సంఘం నేతల ప్రశ్నలకు గురుకుల పాఠశాల యాజమాన్యం జవాబు చెప్పాలి.

**గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాలల్లో రాత్రుల్లో అందుబాటులో ఉండని ఉపాధ్యాయులు..?**

గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉండాలనే నిబంధన వున్నది.కాని ఉపాధ్యాయులు పాఠశాల ముగింపు సమయానికి అందరు ఉపాధ్యాయులు విద్యార్థులను



ఒదిలి వెళ్ళిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.గురుకుల పాఠశాలల పై పర్యవేక్షణ లోపముతో గిరిజన విద్యార్థులు నిత్యం పలు సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు.గిరిజనులకు అండగా ఉండాల్సిన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అంధకారంలో ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రేక్షక పాత్రలో గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు ఉన్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో మరణించిన విద్యార్థి కోరం.చరణ్ కుటుంబానికి 10 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలి : ఆదివాసీ విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు దబ్బకట్ల శ్రీకాంత్ డిమాండ్..**

కోరం చరణ్ తండ్రి బాబు10 వ తరగతి చదువుతున్న విద్యార్థి గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న పాఠశాల యాజమాన్యం పట్టించుకోకుండా ఉండటంతో ఇంచర్ల గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల యాజమాన్యం విద్యార్థి తండ్రికి కి ఫోన్ చేసి చెప్పగా వాళ్ళు వచ్చి హాస్పిటల్ కు వరంగల్ తీసుకుని వెళ్ళేక్రమంలో చనిపోవడం జరిగింది విదితమే. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ ఘటనను ఆదివాసీ విద్యార్థి సంఘము తీవ్రంగా ఖండిస్తుంది.ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో చనిపోయిన విద్యార్థి కోరం చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యపు పనితీరుకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,ఐటీడీఏ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం అని అన్నారు.ఇంచర్ల గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో మరణించిన విద్యార్థి



కోరం.చరణ్ కుటుంబానికి 10 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలి జిల్లా కలెక్టర్ ను, గిరిజన సంక్షేమ శాఖ,ఐటీడీఏ పీవో ను ఆదివాసీ విద్యార్ఠీ సంఘము ములుగు జిల్లా దబ్బగట్ల శ్రీకాంత్ కోరారు.లేని పక్షంలో తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

**కోరం చరణ్ మృతి బాధాకరం**
**టి.హరిసింగ్ గురుకులం అర్ సి ఓ**



ఇంచెర్ల గురుకుల పాఠశాలను సందర్శించాను.కోరం చరణ్ మృతి బాధాకరం..పిల్లవాడు పాఠశాల లో ఆరోగ్యంగానే ఉన్నాడని ఉపాద్యాయులు తెలిపారు.పిల్లవాడి దూరపు బంధువు అక్క పాఠశాలకు వచ్చి సెలవు చీటీ రాసి ఇచ్చి తీసుక వెళ్లారు.తరువాత బాలేదని చేపించిన వైద్యం వల్లే ఈ మృతి జరిగిందని తెలుస్తోంది. ఈ మృతికి సంబందించిన సంపూర్ణ సమాచారం పాఠశాలనుండి సేకరించి ఐటిడిఏ ఏటూరునాగారం వారికి,గిరిజన సంక్షేమ కార్యదర్శి హైద్రాబాద్ వారికి తగుసమాచారం నిమిత్తం తెలియపర్చినాము.

---

## ములుగులో అక్రమాలకు ఆజ్యం పోస్తున్న సివిల్ సప్లై అధికారులు?

మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లాలో సెక్టార్ 1 కు టెండర్ వేసిన వరంగల్‌కు చెందిన నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు వారు జనగామ జిల్లాలో కూడా టెండర్ వేశారు. ములుగులో ఏ తప్పులు చేశారో జనగామలో కూడా అదే తప్పులు చేశారు. ధాన్యం రవాణా కు టెండర్ వేసిన మిగతా వారు అభ్యంతరాలు తెలుపడంతో అక్కడి జాయింట్ కలెక్టర్ టెండర్‌లను ఓపెన్ చేయకుండా హోల్డ్‌లో పెట్టాడు. చివరికి నాలుగు రోజుల క్రితం నిబంధనలకు విరుద్ధంగా టెండర్ వేసినందున జనగామ, రఘునాథ్ పల్లి సెక్టార్‌ల టెండర్‌లు రద్దు చేశారు. ములుగు సెక్టార్ 1 కు టెండర్ వేసిన నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు యజమాని మాదాడి కిరణ్ కుమార్ జనగామ సెక్టార్‌కు కూడా టెండర్ వేయడం జరిగింది. టెండర్ దాఖలులో నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు తప్పిదాలను గుర్తించిన జనగామ అధికారులు టెండర్ డిస్ క్వాలిఫై చేశారు. అయితే జనగామ, ములుగు ధాన్యం రవాణా టెండర్లలో నిబంధనలు పాటించని లారీ ట్రాన్స్ పోర్టు తప్పిదాలు ములుగు సివిల్ సప్లై అధికారులకు కనిపించడం లేదా ? అనేది ప్రశ్నార్థకం. జనగామలో అయినా ములుగులో టెండర్ నిబంధనలు ఒక్కటిగానే ఉంటాయి. కానీ వేర్వేరుగా ఉండవు. అయితే టెండర్ దాఖలు చేసిన దానిలో కంటైనర్‌లు వినియోగం పేర్కొన్నారు. సీజన్ ప్రారంభంలో ములుగు ప్రాంతంలో కంటైనర్‌లు వినియోగించగలుగుతారా, ఇది సాధ్యమయ్యే పనేనా ? ఇవన్నీ సాధ్యాసాధ్యాలు తెలిసిన అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. టెండర్ ఆన్‌లైన్ లో వేసినప్పుడు అన్నీ పేపర్‌లు సరిగా ఉండాలి, అవన్నీ సరిగా ఉన్నాయా లేదా అనేది సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. అయితే నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టులో ఐదుగురు భాగస్వాములు ఉన్నట్లు సమాచారం. టెండర్ నిబంధనల ప్రకారం పార్ట్‌నర్‌లు ఆథరైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. దానిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా అలా చేయకపోవడం ఒక తప్పయితే, టెండర్ డాక్యుమెంట్ కూడా అప్‌లోడ్ చేయకపోవడం మరో తప్పిదం. టెక్నికల్ టెండర్‌కు నిబంధనల ప్రకారం పేజీ నెంబర్లు వేసి అప్‌లోడ్ చేయాల్సి ఉండగా, పేజీ నెంబర్‌లు వేయకుండా అప్‌లోడ్ చేయడం వల్లనే ఇలాంటి అవకతవకలకు సివిల్ సప్లై అధికారులకు అవకాశం దొరికింది. నిబంధనల ప్రకారం కంటైనర్‌లు వాడవచ్చునని డీఎం సివిల్ సప్లై అధికారి పేర్కొంటున్నప్పటికీ, ధాన్యం తరలింపు సమయంలో కంటైనర్‌లు వినియోగించగలుగుతారా? ఈ విషయంపై జిల్లాకు చెందిన ఏఐటియుసి కార్మిక సంఘం జిల్లా నాయకుడు జంపాల రవీందర్ అడిగిన ప్రశ్నకు డీఎం సరైన సమాధానం చెప్పకుండా, అప్పటికీ కంటైనర్‌ల స్థానంలో లారీలనే వినియోగిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం. ఇదంతా చూస్తుంటే సివిల్ సప్లై అధికారులు కావాలనే జిల్లా స్థాయి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారనేది అర్థమవుతుంది.

---

## దేశాభివృద్ధికి ప్రత్యామ్నాయం కమ్యునిజమే

**గార్ల, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** సమసమాజ స్థాపన కోసం అహర్నిషలు పోరాటాలు చేస్తున్న కమ్యూనిజమే దేశాభివృద్ధిలో సరియైన ప్రత్యామ్నాయమని సిఇపెం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని కాగితంవెంకటి నగర్, అక్కిసైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వరలింగం ఈద్యక్షతన నిర్వహించిన పార్టి మహసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత పార్టి సీనియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మీ పార్టి జెండాను ఆవిష్కరించారు. పార్టి జాతీయనాయకులు పుచ్చులపల్లి సుందరయ్య, సీతారాంఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి ఆయన మాట్లాడుతు ప్రపంచదేశాలు ఆర్ధిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కమ్యూనిజమే సరైన ప్రత్యామ్నాయమని మహనీయులు కారల:మార్క్స్ చెప్పిన మాటలు అక్షరాల శ్రీలంక ప్రజలు ఇటివల ఇచ్చిన తీర్చు అని కొనియాడారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి నిరంతరం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టి సత్తా చాటేవిధంగా పార్టి శ్రేణులు విధజగా కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టి సీనియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమ ంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా మండల కమిటి సభ్యులు కందునూరి కవిత, భూక్య హరినాయక్, నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి, చింతమౌనిక, చింత ఎల్లయ్య, శాఖకార్యదర్శులు అలవాల రామకృష్ణ, తాళ్ళపల్లి రమా, సభ్యులు బాజీ, గుండేటి వీరభద్రం,శంకర్,ఎల్లయ్య, లక్ష్మీ, సుజాత, నాగమణి, మహేశ్వరావు, నాగేశ్వరావు, తదితరులున్నారు.

# పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.1.50కోట్ల నిధులు

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :



పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.1.50కోట్లు నిధులు మంజూరుచేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. మణుగూరు ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు మంజూరుచేయాలని కోరడంతో రూ.1.50కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కలిసి రెండు పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంజూరు చేయించడంపట్ల మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల నాయకులు హర్షం వ్యక్తంచేసి సీఎం రేవంత్‌రెడ్డికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ఎంఈవోలకు సన్మానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



నూతనంగా ఎంఈవోలుగా పదోన్నతులు పొందిన ప్రధానోపాద్యాయులు కొమరం నాగయ్య, గుండి స్వర్ణజ్యోతిలను భద్రాచలం ఆదివాసీ సమితి (బీఏఎస్), ఆదివాసీ మహిళా శక్తి (ఏఎంసీఎస్) నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నూతన ఎంఈవోలుగా పదోన్నతి పొంది విద్యార్థులకు మెరుగైన విద్య కల్పించడంలో, పాఠశాలల అభివృద్ధికి మరింతగా దోహదపడాలని అబిలాభించారు. కార్యక్రమంలో బీఏఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కృష్ణదొర, పాయం రవివర్మ, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, మహిళా చైతన్య శక్తి అధ్యక్షురాలు, ఇర్పా అనసూర్య, ప్రధాన కార్యదర్శి అప్కా అరుణకుమారి, సభ్యులు ఇరపా శ్రీను, కోర్సా పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఇరవెండి రోడ్డులో ఉన్నటువంటి శ్రీగాయత్రి జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సనాధన ధర్మం, పురాణాలకు సంబంధించి రోజుకో ప్రశ్న చొప్పున 50 రోజులకు 50 ప్రశ్నలు ఒక సోషల్ మీడియాలో క్విజ్ పోటీను నిర్వహించారు. మొత్తం 150 మంది పాల్గొనగా మొదటి బహుమతిని రేపాక అనూష, రెండవ బహుమతి ముత్తవరపు రాజశేఖర్‌లను గెలుచుకున్నారు. ఇరువురికి ఆదివారం శ్రీగాయత్రి జ్యోతిష్య కేంద్రం కార్యాలయంలో వ్యవస్థాపకుడు దేవులపల్లి సాయికిరణ్‌శర్మ బహుమతులు, శ్రీగాయత్రి మాత ఫోటో, ప్రశంసాపత్రంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలలో రావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ముందు ముందు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపడతామని, మళ్ళీ రెండవ టర్మ్ మొదలవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ సభ్యులు కళ్యాణ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్యనే దీపావళి బాంబుల గోడౌన్‌లు

## -సీఐ సంజీవరావు చొరవతో వెలుగులోకి వచ్చిన ఒక ఘటన

## -దృష్టి సారిస్తే మరిన్ని గోడౌన్‌ల గుట్టు రట్టు అయ్యే అవకాశం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



దీపావళి పండుగ సమయం దగ్గరకు రావడంతో అనేక మంది దీపావళి బాంబు విక్రయాల నిర్వహకులు ఇప్పటి నుంచే సరుకులను అధిక మొత్తంలో తీసుకువచ్చే పండుగ సమయంలోపు అందుబాటులోకి తీసుకుని నిల్వలు చేసేందుకు షాపుల నిర్వహకులు తీసువచ్చిన సరుకును భద్రపరుచుకునేందుకు సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. అది కూడా జనావాసాల్లో కాకుండా ఊరికి చివరను నిల్వ ఉంచుకోవాల్సి ఉంటుంది. కానీ కొందరు విక్రయదారులు ఇవేమి తమకు పట్టవన్నట్లు తమ స్వార్థం కోసం జనావాసాల్లోనే అధిక మొత్తంలో మందుగుండు సామాగ్రిని నిల్వ ఉంచి ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంటారు. గతంలో ఇలా నిల్వ ఉంచడం కారణంగా ఉదాహరణకు పట్టణంలోని పాతమార్కెట్ వద్ద అగ్నిప్రమాదం జరగగా, సారపాకలో భారీగా అగ్నిప్రమాదం సంబవించి ఒక కుటుంబమే సజీవదహనమైంది. ఈ ఘటనలు అంతా కళ్ళముందే మెదులుతున్న షాపుల నిర్వహకులు ఏ మాత్రం పట్టించుకోవడం జనావాసాల్లోనే భారీగా నిల్వలు ఉంచుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇండస్ట్రీరియల్ ఏరియాలో సీ.ఐ సంజీవరావు సోదాలు నిర్వహించి భారీగా దీపావళి బాంబులను, బాణాసంచాలను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. సీఐ తీసుకున్న ప్రత్యేక చొరవ పట్ల పట్టణ వాసులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరుణంలో రెవెన్యూ, పోలీసు శాఖలు ప్రత్యేక బృందంగా ఏర్పడి ఎటువంటి అనుమతులు లేకుండా జనావాసాల్లోనే నిల్వ ఉంచిన దీపావళి బాంబు సామాగ్రి నిల్వలపై దృష్టి సారిస్తే మరిన్ని గోడౌన్‌ల గుట్టు రట్టు అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం తమ స్వలాభం కోసం ఆలోచిస్తూ ప్రజల ప్రాణాలను అపాయంలో పెడుతున్న కొందరు దీపావళి బాంబు షాపుల నిర్వహకులపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర స్థాయి అక్షర ప్రతిభా పురస్కారం అందుకున్న బీ.బాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం సూర్యాపేటలో శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్లో రంగరంగ వైభవంగా జరిగింది. 2024 సంవత్సరానికి రాష్ట్ర అక్షఱ ప్రతిభా పురస్కారం బీ.బాలు హింది పండిట్ జెడ్పీఎస్ఎస్ మోరంపల్లి బంజర అందుకున్నారు. కరోనా సమయంలో విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు తీసుకోవడం, నిరుపేదలకు సహాయం చేయడం, విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంలను గుర్తించి అక్షర ఫౌండేషన్ సన్మానం చేయడం జరిగిందని అన్నార. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం, అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అక్షఱ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్ప నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఉపేంద్రచారి, బత్తుల ఉపేందర్, తిరుపతిరెడ్డి, రుద్రంగి, కాళిదాసు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారం ముసుగులో దౌర్జన్యం

## పేద రైతు పై అధికార పార్టీ నేత ఆగడాలు

## అధికార పార్టీ నేత దగ్గరుండి నా భూమి దున్నించారు

## 6ఎకరాల దేవుడు భూమిపై కన్ను

## కౌలు డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించాను

## నా భూమిని, నన్ను కాపాడాలంటూ రైతు బిక్షం ఆవేదన

చింతకాని, సెప్టెంబర్ 29,, ప్రభాతవార్త :

అధికారం మనదే ఉంది కదా ఎం చక్కగా భూమిని కబ్జా చెయ్యొచ్చు అనుకున్నాడేమో అధికార పార్టీ ప్రబుద్ధుడు...ఏకంగా దేవాదాయ శాఖకు చెందిన భూమి పైనే కన్నేశాడెమో తెలియదు గాని ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న రైతుపై దౌర్జన్యానికి ఒడిగట్టాడు. బాధిత రైతు తెలిపిన వివరాలు మేరకు చింతకాని మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం సంబంధించిన సుమారు 224ఎకరాల భూమి ఉంది. ఈ దేవాలయం భూములను రేపల్లెవాడ, చింతకాని, పాతర్లపాడు గ్రామాలకు చెందిన రైతులు ప్రతి సంవత్సరం వేలం పాట వేసి కౌలుకు తీసుకొని అట్టి లీజు డబ్బులను దేవాలయ శాఖాధికారులు చెల్లించి ఆ భూమిని సేద్యం చేసుకుంటారు. ఇదే క్రమంలో చింతకాని గ్రామానికి చెందిన తూము బిక్షం అనే రైతు కూడా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి సంబంధించిన 6ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఇదే క్రమంలో 2024-25వ సంవత్సరం కూడా దేవాదాయ శాఖాధికారులకు 6ఎకరాలకు సంబంధించి కౌలు డబ్బులు రూ. లక్షా 53వేలకు గాను వాటిలో అడ్వాన్స్‌గా కొంత మేర డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించడం జరిగిందని రైతు బిక్షం తెలిపారు. అలా కట్టిన తర్వాత తాను ఆ భూమిని సేద్యం చేసుకుంటుంటే పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచుమర్తి సీతయ్య అనే వ్యక్తి ఈ భూమి నాదంటూ తన ట్రాక్టర్‌ను తీసుకొని వచ్చి దౌర్జన్యంగా తన సాగులో ఉన్న 6ఎకరాల భూమిని దున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను పంట వేసుకున్నా గాని అది ఆలోచించకుండా నా పంటను సైతం నాశనం చేశాడని, సదర రైతు తూము బిక్షం బోరున విలపిస్తున్నారు. పాతర్లపాడు అధికార పార్టీకి చెందిన ఓ అగ్రనేత దగ్గరుండి సీతయ్యను తీసుకొని వచ్చి తన భూమిని దున్నుకుంటూ నీకేమి కాదులే... నేను చూసుకుంటానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. ఇట్టి సమస్యను దేవాదాయ శాఖాధికారులకు, రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా గాని మేము చేసేది ఏమీ లేదంటూ అధికార పార్టీ నేతలు మమ్మల్ని బెదిరిస్తున్నారంటూ అధికారులు కూడా చేతులెత్తిసి మేము చేసేది ఏమి లేదంటున్న దుస్థితి నెలకొందని రైతు మనస్థాపానికి గురవుతున్న దౌర్భాగ్యం నెలకొంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనని తన కుటుంబాన్ని ఆదుకొని తన కౌలు భూమిని తనకు ఇప్పించాలని రైతు మొరపెట్టుకుంటున్నాడు.



### - ముమ్మాటికి సీతయ్యదే తప్పు... చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రామకోటేశ్వరరావు

అధికార ముసుగులో తూము బిక్షం భూమిని దౌర్జన్యంగా కంచుమర్తి సీతయ్య దున్నినాడనే విషయంపై శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రామకోటేశ్వరరావును వార్తా వివరణ కోరగా ముమ్మాటికి కంచుమర్తి సీతయ్యదే తప్పు అని మా దగ్గర నుంచి తూము బిక్షం 6ఎకరాలు కౌలుకు తీసుకున్న మాట వాస్తవమేనని అందులో కొంతమేర లీజు డబ్బులు కూడా చెల్లించాడని ఆయన తెలిపారు.



## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న పుట్ట మధు

కాటారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త



కాటారం మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో దుర్గం పద్మ-సమ్మయ్య దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదింపజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగమల్ల దుర్గయ్య కుటుంబానికి శ్రీనుబాబు పరామర్శ

మహముత్తారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త



మండలకేంద్రమైన మహముత్తారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య తల్లి లింగమల్ల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. ఈసందర్భంగా మృతురాలు సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూరేలా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహముత్తారం పిఏసిఎస్‌లో నేడు సర్వసభ్య సమావేశం

మహముత్తారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో నేడు ఉదయం 11:30నిమిషాలకు ఛైర్మన్ సోమ శాంతకుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సిఇఓ మార్క శ్రీధర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంఘ సభ్యులు, రైతులు అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో వి6 రిపోర్టర్ పెండ్యాల రంజిత్ కుమార్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపిటీసీ, కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ పాల్గొని నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. పరామర్శలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, జాడి రమేష్, గద్దం కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జన్యు మార్పిడి పంటను కేంద్ర ప్రభుత్వం ఆపాలి

కాటారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త



సాంకేతికతను తమ విధ్వంసానికే వాడుకునే ప్రమాదం ఉందనడానికి వ్యవసాయానికి వాడిన విష రసాయనాలు ఇప్పటికే ఆహారం ద్వారా నీటి ద్వారా ఆరోగ్యాలను పాడు చేస్తున్నాయని అన్నారు. ప్రకృతి సిద్ధమైన, రైతులకు జన్యూ మార్పిడి పంటలతో వచ్చే సమస్యలు తదితర సమస్యలపై ఉందనడానికి కేంద్ర ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన శుద్ధి ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఛైర్మన్ వి.వంశవర్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో కస్తూర్బా విద్యార్థినిల జయకేతనం

చెన్నూరావు పేట, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త




జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కస్తూర్బా గురుకులం విద్యార్థినిలు జయకేతనం ఎగురవేసినట్లు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు. మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ స్థాయి పోటీలు జరిగాయన్నారు. ఇందులో అండర్ 14 విభాగంలో ద్వితీయ బహుమతి, అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతి లభించిందన్నారు. విజయం సాధించిన కోకో టీమ్ విద్యార్థినీలు జానకి, చందన, మమత, అపర్ణ, బిందు, అంకిత, ఇందుమతి, అలాగే కబడ్డీ టీం విద్యార్థినిలు జానకి, నందిని వాలీబాల్‌లో శివాణి బిందులు విజేతలుగా నిలిచారన్నారు. కాగా గెలుపొందిన క్రీడాకారులతో పాటు పాటు గైడ్ టీచర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలమ్మను స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వేగవంతంగా సాగుతున్న మంచినీటి పైపులైన్ పనులు

సారపాక, (ప్రభాతవార్త ::

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణానికి నూతన పైపులైన్ మంజూరు కావడంతో ఆదివారం సెలవు దినం అయినప్పటికి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పైపులైన్ వేసే మార్గంలో ఉన్నటువంటి పలు షాపులు, ఇండ్లు అడ్డు రావడంతో మంచినీటి పథకం కావడంతో అందరి ఆమోగ్యంతో పైపులైన్ మార్కింగ్ స్థానంలో జేసీబీ సాయంతో వెంటనే కూల్చడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి మహేష్ అన్నారు. పైపులైన్ పూర్తి చేసిన తరువాత వాటిపై ఎలాంటి కన్స్ట్రక్షన్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సారపాక ప్రాంతంలో ఫుట్‌పాతులను ఆక్రమించిన ఆర్ అండ్ బీ ప్లేస్‌లపై ఆక్రమణలు చేసి షాపులు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సారపాక ప్రాంతానికి రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా పైపులైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నాణ్యమైన పైపులతో పైపుల నిర్మాణం ఉంటుందని వెల్లడించారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ కమలహాసన్‌రెడ్డి ఆదేశానుసారం ఆదివారం పట్టణంలో నిర్వహించిన గంజాయి స్పెషల్ డ్రైవ్‌లో ఖమ్మం ఏఈఎస్ కే.తిరుపతి ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులు ఒక కారులో గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 20 కేజీల గంజాయి, ఒక కారు, రెండు మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రహీమున్నీసాబేగం తెలిపారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి, సెప్టెంబర్29, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావును కోరారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు దేశంలో సామాజిక దురాగాతాలను సామాజిక అసమానతలను అంతమొందించేందుకు నిరంతరం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సొత్కు సమ్మయ్య, కొచ్చేర్ల రవికుమార్, చంద్రమౌళి, ఆనంద్‌కుమార్, కుమ్మరి శ్రీనివాస్, మాతంగి రమేష్, రాదండి శ్రీనివాస్, రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త



కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదివారం పరామర్శించారు. మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతుండగా కంకణాల రాజిరెడ్డి, తడండ్ల పోచయ్య, కొలుగూరి రాజయ్యలతో పాటు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను అదేవిధంగా గారెపల్లిలో తైనేని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. వి6 రిపోర్టర్ పెండ్యాల రంజిత్ కుమార్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కుల రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, కొండగోర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, మేడిగడ్డ దుర్గారావు, చల్ల శేఖర్, గంట సమ్మయ్య, రాజేంద్రప్రసాద్, ఆత్కూరి బాలరాజు, రత్న రమేష్ రెడ్డి, మానెం రాజబాపు, దోలి కిష్టయ్య, కన్నీరు స్వామి, తాటి రాజకుమార్, రజాకర్, కూర స్వామి, కూర దేవేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## నేడు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

కాటారం, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె)లో నేడు పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంను నిర్వహించడం జరుగుతుందని పిఏసిఎస్ సిఈఓ ఎర్ర సతీష్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 11గంటలకు జరిగే సర్వసభ్య సమావేశానికి సంబంధీకులందరూ సమయానుకూలంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యా కాషాయికరణను వ్యతిరేకంగా పోరడండి

## -పీడీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ఎస్ఈపీ-2020ని వ్యతిరేకిస్తూ విద్యా కాషాయకరణను వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు అన్నారు. ఆదివారం పీడీఎస్‌యు ప్రగతీశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వరంగల్ హన్మకొండ జిల్లాల జనరల్ కౌన్సిల్ జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020ని తీసుకొని వచ్చి విద్యారంగాన్ని మొత్తం కూడా కాషాయికరిస్తూ పాఠ్యాంశాలను మార్చు చరిత్రని వక్రీకరిస్తూ విద్యారంగాన్ని అశాస్త్రీయం వైపు తీసుకెళ్లడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేటు కార్పొరేట్ ఎంఎన్‌సీ విద్య సంస్థలకు రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు. ఈ దేశంలో విద్య పేద వర్గానికి అందని ద్రాక్షలా మారిందని అన్నారు. అలాగే పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల కనీసం చిత్తశుద్ధి కూడా లేదన్నారు. రాష్ట్రంలో విద్యశాఖ మంత్రిని కేటాయించలేదంటేనే ఈ ప్రభుత్వానికి విద్యారంగం మీద ఉన్న బాధ్యత ఏంటో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో 7000 కోట్లకు పైగా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్లో ఉన్నాయని దీని వల్ల విద్య అభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు మాజీ నాయకులు సూత్రపు అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీనసుల్తాన అధ్యక్షుడు రాచకొండ రజిత్‌కుమార్, మర్రి మహేష్, వంశీ, అర్జున్ ముషరాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ సహజమే

*ప్రభాతవార్త- సుబేదారి:*



హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ల ధర్మేంద్ర పదవీవిరమణ కార్యక్రమంలో పాల్గొని దర్మేంద్రని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఇంటర్ విద్య అభ్యసించిన కళాశాలకు ఎమ్మెల్యేగా రావడం చాలా గర్వంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల విద్య తరువాత ఇంటర్ ఒక కీలక మలుపు అని ఈ దశలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ధేఇంచుకొని వెళ్లాలని తెలిపారు. ధర్మేంద్ర గురుతర బాధ్యతను విజయవంతంగా పూర్తి చేసుకొని విరమణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో శేష జీవితం సమావృద్ధిగా గడపాలని కోరారు.

# వేదింపులకు యువకుడు ఆత్మహత్య

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*

ముల్కనూర్‌లో లోన్ యాప్ వేదింపులను భరించలేక యువకుడి ఆత్మహత్య చేసుకున్నారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాదగుల అనిల్ (27) లోన్ యాప్ ద్వారా 9 లక్షల అప్పు తీసుకొని హనుమకొండ జిల్లా భీమవరంలో మొబైల్ టిఫిన్ సెంటర్ నిర్వహించడంతో వ్యాపారంలో నష్టాలు రావడంతో స్వగ్రామ ముల్కనూర్ చేరుకొని ఇటీవల కాలంలో తెలంగాణ స్తూపం వద్ద ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. లోన్ యాప్‌ల వేధింపులతో ఈ నెల 28 శనివారం రోజున మోడల్ స్కూల్ సమీపంలో ఉండే క్రీడా ప్రాంగణంలో క్రిమి సంహారక మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో కుటుంబ సభ్యులు గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందడాని మృతుడి తల్లి వినోద తెలిపారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# డాక్టర్ నిమ్మ సుదర్శన్‌కు ఘన సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*




లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కేయూ పాలక మండలి సభ్యులు, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ విద్యారంగంలో చేసిన సేవలను గుర్తించి అతన్ని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో ఘనంగా సత్కరించారు. లయన్ బొమ్మినేని నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ నిమ్మ సుదర్శన్ అట్టడుగు స్థాయినుంచి ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శ వంతులుగా ఉండి జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పరిశోధన పత్రాలను సమర్పించి అనేక పాలన పరమైన పదవులు విజయవంతంగా నిర్వహించి వివిధ జర్నల్సుకు ఎడిటోరియల్ బోర్డు మెంబర్‌గా వ్యవహరిస్తూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతూ కేయూకు సంబంధించిన పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం అవుతూ చాలామంది విద్యార్థులను న్యాయశాస్త్రంపట్ల ఆసక్తిని కల్పిస్తూ వారి భవిష్యత్‌కు దిశా నిర్దేశం చేసిన వ్యక్త అని కొనియాడారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ వరంగల్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ థౌసండ్ పిల్లర్స్ ప్రెసిడెంట్ చొప్పరి సోమయ్య, డా.కె.సుధాకర్‌రెడినడ, లయన్ టి.లక్ష్మీనరసింహారావు, కేయూ అర్థశాస్త్ర అధ్యాపకులు ఏడెల్లి రవీందర్, తెలంగాణ జర్నలిజం వరినకంగ్ యూనియన్ ఎగ్జికూనయటీవ్ మెంబర్ వేణుమాధవ్, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డా.ఎస్.నాగవాణి, డా.నిమ్మ సుదర్శన్ ను అభినందించారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

## -అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## తంగళ్ళపల్లి రమేష్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*




ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మామునూరు కొమురయ్య వారి భార్య అయిన లచ్చమ్మ కుమారుడు తిరుపతి చంద్రమౌళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యకతనం చేసిన నాయకులు తంగళ్ళపల్లి రమేష్, మామునూరు కొమురయ్య చిత్రపటానికి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న మదర్ తెరిసా అన్నట్లు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, మాజీ వార్డు మెంబర్ సభ్యులు చల్లూరి వేణు, పుల్లూరి తిరుమల్ రావు, గుండేటి లక్ష్మీనారాయణ, మేకల బాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుమల వినోద్, మామునూరు కిషోర్, గాజుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన బట్టు కిషన్-బాలకృష్ణ తల్లి బట్టు సుమిత్ర ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# నూతన ఏఎంసీ వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

## తెలిపిన కేయు విద్యార్థి నాయకుడు

*శాయంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మారెపల్లి రవీందర్(బుజ్జన్న)ను కేయు విద్యార్థి నాయకుడు మంద నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, కొమ్ముల పరమేశ్వర్, మారెపల్లి కట్టయ్య, రంగు బాబు, మేకల రంజిత్, ప్రశాంత్‌లు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## -మహిళా సాధికారత లక్ష్యంగా

## ప్రజా ప్రభుత్వం ముందుకు నడుస్తుంది

*ప్రభాతవార్త- సుబేదారి:*



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట పరిధిలోని 61వ డివిజన్ సిదార్ధనగర్‌లో రూ.22.60లక్షలతో నిర్మించిన రాణి రుద్రమ్మదేవి, మహిళా భవనాన్ని (కమ్యూనిటీ హాల్)ను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఓరుగల్లు అంటేనే రాణి రుద్రమాదేవి పౌరుషం పోటీతత్వం గుర్తుకు వస్తుందని ఓరుగల్లు బిడ్డలుగా మహిళలందరు అన్ని రంగాల్లో రాణించాలని రాణి రుద్రమాదేవి పోరాట పటిమను ఉనికి పుచ్చుకోవాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ కీలక శాఖలో మంత్రులు, మేయర్, జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమీషనర్ మహిళలేనని గుర్తు చేశారు. రాణి రుద్రమాదేవి కమ్యూనిటీ హాల్ అన్ని కార్యక్రమాలకు వేదిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబూబకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, శ్రావణప్రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, సాగరిక, రమాకాంత్, ఎస్ఎస్‌యూఐ అద్యక్షులు సతీష్, హేమంత్‌రెడ్డి, కాలనీ అద్యక్షులు వాసుదేవరెడ్డి, మహిళా మండలి విజయలక్ష్మి, మహిళా పుష్ప, బాను, గొట్టెముక్కుల స్వరూప, నీరజ, అరుణరెడ్డి, భానుమతి, పాండురంగారావు, చంద్రావు, సత్యనారాయణరావు, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ములుగు లో మెగా కంటి వైద్య శిబిరం



వైద్య శిబిరానికి 325 మంది హాజరు

ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వైద్య శిబిరం

రెండవ సారి మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేస్తాం

ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య జంపన్న నాయక్

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** నిరుపేదల బదుకుల్లో మార్పులు తీసుకురావడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, నిరంతరం జనంతోనే ఉంటూ జనం మద్యలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ జనమే ఊపిరిగా బతుకుతూ వారి సంక్షేమం కోసం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిభిరానికి జిల్లా వ్యాప్తంగా అశేష జనవాహిని తరలివచ్చింది. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు సమీపంలో ఉన్న జంపన్న చారిటుబల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో మెగా కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు. దీనికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం వైద్య శిభిరానికి తరలివచ్చారు. డాక్టర్ ప్రణయ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి 325 మంది హాజరు కాగా వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ క్రమంలో డాక్టర్ల బృందం ఉదయం నుంచి వచ్చిన ప్రతి వ్యక్తికి బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే 325 మంది వ్యక్తులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి 70 మందికి ఆపరేషన్ నిమిత్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హైదరాబాద్ కు తరలించి చికిత్స అందించనున్నారు. వారితో పాటు మిగిలినటువంటి 255 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉన్నటువంటి సమస్యను గుర్తించి తగిన మందులను అందించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కంటి వైద్య శిబిరానికి అంత పెద్ద సంఖ్యలో హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ల బృందం ప్రతి ఒక్కరిని పరిశీలించి వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి తగిన విధంగా మందులను అందించారని తెలిపారు. చాలా మంది క్యాంపుకు రాలేకపోయారని త్వరలోనే మరొక మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని భూక్య జంపన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగార్జున, బాదవత్ రాజ్ కుమార్, కొడపాక మహేందర్, నాజర్, విక్రమ్, శ్రీనివాస్, సాగర్, నేరేళ్ల శ్రీకాంత్ తో పాటు ట్రస్ట్ సభ్యులు 50 మంది పాల్గొన్నారు.

# తప్పులను కప్పి పుచ్చుకోవడానికే అధికారుల రిజైండర్ ?

జనగామలో డిస్ క్వాలిఫై అయిన నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** సివిల్ సప్లై శాఖలో 2024, 2025 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో ధాన్యం రవాణ టెండర్‌లలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే సివిల్ సప్లై డీఎం వివరణ ఇవ్వడం జరుగుతుందని తెలుస్తుంది. మొదటి సారి వివరణ ప్రచురించిన ప్రభాతవార్త రెండవ సారి కూడా మరో వివరణ పంపించగా దానిని పబ్లిష్ చేయలేదు. అదికారులు తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకే రిజైండర్‌లు ఇస్తున్నా రనేది అర్థమవుతుంది. ఎందుకంటే సెక్టర్ 1 లో టెండర్ దాఖలు చేసిన నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు నిబంధనలు పాటించలేదనేది స్పష్టంగా తెలిసి నప్పటికీ అధికారులు వాటిని కప్పు పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ధాన్యం రవాణ టెండర్‌లలో నిబంధనలు అతిక్రమించారనేది వాస్తవమనేది అధికారులకు సైతం తెలుసునని వార్త దినపత్రికలో గత కొద్ది రోజులుగా వార్త కథనాలు ప్రచురితం అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలో అంతరార్థం ఏమిటని కొంత మంది లారీ యజమానులు అంటున్నారు. సెక్టార్ 1 కు టెండర్ వేసిన వారిలో ఒకరి బిడ్‌లో చిన్న తప్పిదం ఉన్నందు డిస్ క్వాలిఫై చేశారు. మరీ ఇన్నీ తప్పులున్న నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టుకు బిడ్‌ను ఎలా అనుమతించారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంలో సివిల్ సప్లై అధికారులపై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. సెక్టార్ 1 బిడ్‌కు ఇద్దరు మాత్రమే టెండరు వేయగా ఒకరిని డిస్ క్వాలిఫై చేసిన అధికారులు ఇన్ని తప్పిదాలు ఉన్న నాగేంద్ర లారీ ట్రాన్స్ పోర్టు వారికి ఎలా అప్పగించారు. జనగామ తరహాలో మొత్తం టెండర్‌నే రద్దు చేసి రీ టెండర్‌కు పిలువడం వలన తక్కువ రేట్‌కు కోడ్ చేసే అవకాశాలు ఉండవచ్చు కదా అనేది కొంత మంది వాదన. దాని వలన ప్రభుత్వానికి అదనపు మిగులు వచ్చే అవకాశం ఉందని కొంత మంది లారీ యజమానులు పేర్కొంటున్నారు. జనగామ జిల్లాలో నిబంధనలు పాటించని వారి టెండర్‌ను రద్దు చేస్తు అక్కడి జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. మరీ ములుగు జిల్లాలో కూడా టెండర్‌లలో అక్రమాలు జరిగాయని ప్రముఖ జాతీయ దినపత్రిక వార్త లో వరుస కథనాలు ప్రచురితం అవుతున్నప్పటికీ అధికారులు స్పందించ కుండా అక్రమార్కుల కొమ్ము కాస్తుం డటం ఏమిటని పలువురు విమర్శిసు _న్నారు. అన్నీ తెలిసినా అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనేది తీవ్ర విమర్శకు దారి తీస్తుంది. నిబంధనలు సరిగా పాటించని నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు వారిపై సివిల్ సప్లై అధికారులకు ఎందుకింత ప్రేమ ? నిబంధనలు జనగాం సివిల్ సప్లైలో కార్యాలయంలో ఒక రకంగా, ములుగు సివిల్ సప్లై కార్యాలయంలో మరో రకంగా ఉంటాయా ? నిబంధనలు అతిక్రమించడం వెనుక సివిల్ సప్లై అధికారుల హస్తం ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇదిలా కొనసాగితే ములుగు జిల్లా రైతాంగం, ప్రజలు, కూలీలు నష్టపోతారు అనేది వాస్తవం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జయింట్ కలెక్టర్ చొరవ చూపి సెక్టర్ 1 టెండర్‌ను రద్దు చేసి రీ టెండర్‌కు పిలువాలని పలువురు కోరుతున్నారు. రీ టెండర్‌కు పిలువడం వలన అధికారులపై వచ్చిన ఆరోపణలు పోవడమే కాకుండా తక్కువ ధరకే బిడ్ దాఖలు అయ్యే అవకాశం ఉన్నట్లుగా పలువురు లారీ యజమానులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే సిఎంఆర్ ధాన్యం సరఫరాలో గన్నీస్ విషయంలో రైస్ మిల్లర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి గన్నీ సంచుల లెక్క తేల్చక సివిల్ సప్లై అధికారులు పెండింగ్‌లో ఉంచినట్లు తెలిసింది. ఈ విషయంలో రాష్ట్ర స్థాయిలో సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లులకు ఇచ్చిన గన్నీస్‌ను తిరిగి తీసుకోకపోవడం, లెక్క తేల్చక పోవడంతో మిల్లర్లు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. సిఎంఆర్ ధాన్యం తీసుకునే ఒక్కో రైస్ మిల్లు పేరున లక్షల రూపాయలు పెండింగ్‌లో ఉన్నట్లు సివిల్ సప్లై అధికారులు లెక్కలు చేసి, అప్పుగా ఉన్నట్లు గోప్యంగా ఉంచినట్లుగా కొంత మంది రైస్ మిల్లర్లు పేర్కొంటున్నారు. క్వాలిటీ లేని గన్నీస్ బ్యాగ్ లు మిల్లర్లకు ఇవ్వడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు.

## ఘనంగా నల్లెల కుమారన్న జయంతి వేడుకలు

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు స్వర్గీయ కీర్తి శేషులు నల్లెల కుమార స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి దనసరి అనసూర్య విచ్చేసి కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలకు కుమారన్న లేని లోటు మరువలేనిదని, కుమారన్న ఆశయాలను యువత ముందుకు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు. ములుగు జిల్లా ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా నేను ఉన్నాను. అనే ధైర్యం ఇచ్చే మహా నాయకుడు అని కొనియాడారు ఈ రోజు కుమారన్న మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అయినా అతని ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్య



క్రమంలో యుజన కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవి చందర్, నల్లెల భరత్ కుమార్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్, యువజన కాంగ్రేస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, కాంగ్రేస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు, మేడారం రమణాకర్, జక్కుల రేవంత్, ప్రభు, ప్రశాంత్, బండి రమేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్




**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి ములుగు జిల్లా సమితి సమావేశం లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తూ, అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మికులకు అనుకూలమైన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4, కోడ్స్ గా చట్టాలను కుదించడం జరిగినది అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని యధావిధిగా 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ. 26 వేలుగా చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులకు జీవితాంతం పెన్షన్ ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఎందుకు ఇవ్వవద్దని ఆయన ప్రశ్నించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు, మార్కెట్ హమాలీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఒక్కరికీ ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. ప్రతీ రంగంలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల ఐలయ్య, మాతంగి శ్యాంసుందర్, పడి కొమురయ్య, కొక్కుల రాజేందర్, సామల రమ, జనగాం శోభ, తోట సంతప్, గుర్రం రమేష్, శ్రీనివాస్, కొక్కుల గోపి పాల్గొన్నారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

**మర్రిగూడ,29సెప్టెంబర్,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో సిపిఎం 9వ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రారంభ సూచికగా సిపిఎం నాయకులు నీలకంఠం యాదయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.ఇందుర్తి గ్రామంలో కొంతమందికి రుణమాఫీ అందలేదని వెంటనే అందరికీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాంఢన చేశారు. గ్రామంలో డ్రైనేజి ,రోడ్లు ,తదితర మౌలిక వసతులపై సభలో తీర్మానం చేశారని, ప్రజా సమస్యలు పరిష్కరించేవిదంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఈ మహాసహభలో తీర్మానం చేశారని తెలపారు.కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఢిల్లీలో అనేకమార్లు దీక్షలు నిర్వహించినా ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, పర్యా వరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని,ప్రాజెక్టులకు అవ సరమయ్యే నిధులు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,మండల కమిటి సభ్యులు మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు,ఏర్పుల దుర్గయ్య,నాయకులు గిరి, వెంకటయ్య, గడగోటి వెంకన్న,ఏరుకొండ రాఘవేంద్ర,ఊరుపక్క భిక్షం,జోగు సులోచన,తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పింఛన్ ఇవ్వాలి**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ యాబై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పింఛన్ ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం నాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలం పస్రా రాంపూర్‌లో గీత కార్మికుల సమావేశం సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రతి ఒక్క గీత కార్మికునికి మోపెడ్ బైకులు ఇవ్వాలని ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా తాటి చెట్లు ఎక్కుతున్నా ప్రతి ఒక్కరికి సెప్టి మొకులు ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం, చెట్ల మించి జారిపోవడంతో వికలాంగులుగా కావడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 520 మంది ప్రమాదాలకు గురయ్యారని, గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఎలాంటి జపం చేయకుండా తక్షణమే ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు చేస్తూ గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇప్పటికి వరకు ఎవరికీ ఇవ్వలేదన్నారు. కల్లుగీత కార్మిక వృత్తి పింఛన్ ఐదు వేలు రూపాయలు ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. 560 జీవో ప్రకారం తాటి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వమే కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కు నర్సయ్య గౌడ్, బుర్ర వేణు గౌడ్, బొమ్మగోని జగదీశ్వర్‌గౌడ్, జక్కు మొగిలి గౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, పూజారి నర్సయ్య గౌడ్, ధోనికెలా మల్లికార్జున్ గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్, కక్కెరన్ల శ్రీనివాస్ గౌడ్, పూజారి సారంగం గౌడ్, జక్కు వేణు గౌడ్, నాతి సూరయ్య గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

## సీపీఆర్ ట్రైనింగ్‌లో జన విజ్ఞాన వేధిక కమిటీ

*మంగపేట సెప్టెంబర్29, ప్రభాతవార్త*




ప్రపంచ వృదయ ధినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక, శ్రీనివాసా గుండె చికిత్సాలయం వారు సంయుక్తంగా కాకాతీయ మెడికల్ కాలేజీలో సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆకస్మికంగా వచ్చే గుండె పోటుకు ప్రధమ చికిత్స అందించే సీపీఆర్ ట్రైనింగ్ డాక్టర్ రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈశిక్షణకు జెవీవీ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదిర్శ గడ్డి శ్రీనివాస్, హెల్త్ కమిటీ కన్వినర్ మునిగాల రాకేష్ హాజరై సీపీఆర్ గురించి అవగాహణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్క సారిగా గుండె పోటు వస్తే ఏవిధంగా ప్రధమ చికిత్స చేయాలి, ఎంత సమయంలో ఏవిధంగా సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడ వచ్చు అనే విషయాలను వారికి వివరించారు. నర్సింహా, ఇతియాజ్, రోహిత్ హాజరై శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా జెవీవీ హెల్త్ కన్వినర్ మునిగాల రాకేష్ మాట్లాడుతూ ఈశిక్షణ పొందిన తర్వాత వీరు కొంత మందికి శిక్షణ ఇచ్చి ములుగు జిల్లా అంతటా సీపీఆర్ పైన శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామక శ్రీనివాస్ ప్రొఫేసర్ లక్ష్మారెడ్డి, జెవీవీ ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, జెవీవీ హెల్త్ కన్వినర్ మునిగాల రాకేష్ పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా బీసీలు ఏకం కావాలి

**-గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్**

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా చేయిచేయి కలుపుతూ ముందుకు సాగాలని కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్ ఆదివారం మాట్లాడారు. అంతేకాక రాజ్యాధికారమే ధ్యేయంగా రిజర్వేషన్ల సాధన కోసం బీసీలంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై బీసీల లక్ష్య సాధనకు ముందుకు రావాలని ఆకాక్షించారు.


## నేడు ఉద్యోగు విరమణ అభినందన సభ

*మర్రిగూడ,29సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గత 14 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉపాద్యాయులుగా విశేష సేవలు అందించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్ది మండల ,జిల్లా ,రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాద్యాయులుగా అవార్డులు పొంది అక్షరాస్యత ఉధ్యమంలో రాష్ట్ర గవర్నర్‌చే ప్రశంస పత్రం అందుకొని పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించి విద్యార్థుల,గ్రామస్తుల మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందుతున్న జాతీయ ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహీత కె.జనార్థన్ ఎన్ఎఫ్‌టి హెచ్ఎం శివన్నగూడలో ఈ నెల 30వ తేదీ (సోమవారం) స్థానిక ఎంపిపిఎస్ శివన్న గూడ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాద్యాయులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానో పాద్యాయులు ,ఉపాద్యాయ బృందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

*మద్దిరాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*




ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కలా అవిల్లమల్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్ననేమిల గ్రామానికి చెందిన పులుసు వెంకటేష్‌కి రూ.40వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి అండ్ ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రజలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బలి వెంకన్న, ఎండీ నజీర్ ఖాన్, జాటోత్ చెన్ను నాయక్, లకావత్ రాములు నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## నిఘా నీడలో ఏటూర్‌నాగారం

**33 సీసీ కెమెరాల ఏర్పాటు**

**ఎస్ఐ తాజుద్దీన్**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** నేరాలు నియంత్రించడంలో, నింధితులను గుర్తించడంలో సీసి కెమెరాలు 100 మంది పోలీసులతో సమానమని, ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ తాజుద్దీన్ ఆదివారం అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల ప్రకారం మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ఇకపై మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం, సరిహద్దు ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలు ఏర్పాటు చేసిపోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణే ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్‌శాఖ పని చేస్తుందన్నారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరించి నట్లయితే 100 కు డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణికావేశాలకు లోనై డ్రగ్స్, మత్తు పదార్ధాలకు అలవాటై తమ బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు.

## పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు

**ఆయన సేవలు చిరస్మరణీయం జయరాంరెడ్డి**



**మంగపేట సెప్టెంబర్38, ప్రభాతవార్త** పేద ప్రజలకు అండగా నిలిచి వారి కష్ట సుఖాల్లో తోడున్న ములుగు జిల్లా పెద్దన్న మాజీ ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు నల్లెల కుమారస్వామి అని మంగపేట కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రేస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నల్లెల కుమార స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగపేట మండల కేంద్రంలో వైఎస్ఆర్ సెంటర్‌లో కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు జయరాంరెడ్డి ఆధ్వర్యంలో కుమారస్వామి పార్టీకి చేసిన సేవలు మరువ లేనివని, ఆయన ఉన్నన్ని రోజులు పేద ప్రజలకు అ ండగా ఉన్నారని అన్నారు. నిత్యం పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నా అంటే వారి వెంట ఉంటారని అటువంటి మహానీయుడని జయరాంరెడ్డి అన్నారు. దివంగత నేత కుమారస్వామి 64వ జన్మధిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో , వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్‌లు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజక వర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రేస్ నాయకులు, మండల నాయకులు సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తంరెడ్డికి నివాళులర్పించిన వేముల పుష్ప

*నకిరేకల్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప. తదితరులు పాల్గొన్నారు.

# మరుగున పడుతున్న కులవృత్తులకు మెరుగుపడేలా కృషిచేస్తాం

## కులగణన తరువాతనే స్థానిక ఎన్నికలు

## పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో మంత్రి పొన్నంప్రభాకర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ద్వారా మరుగునపడుతున్న కుల వృత్తులకు మెరుగుపేలా కృషిచేస్తామని రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్‌సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర బీసీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలతోకలిసి ఆవిష్కరించారు. అనంతరం బీసీ, ఎక్సైజ్ శాఖ ఆద్వర్యంలో కాటమయ్య రక్షా కిట్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ, కలెక్టర్ ఎమ్మెలేలతో కలిసి గౌడ కులస్తులకు రక్షా కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌడ హక్కులకోసం సమస్యలకోసం ఎల్లప్పుడూ కృషిచేస్తానని, దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్స్‌గ్రేషియా బకాయిలు చెల్లిస్తామన్నారు. మనకు తెలియకుండానే మన పూర్వీకుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందన్నారు. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్‌పోరాటలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేశారని, ఈనాడు గౌడ కులస్తులు చైతన్యవంతులై పాపన్నను మార్గదర్శకంగా తీసుకుంటున్నారన్నారు. మహానీయుల విగ్రహం పెట్టడంతోనే సరిపెట్టవద్దని వారు చేసిన పోరాటాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. వారి విగ్రహం చూసినప్పుడల్లా మనలో మార్పు రావాలన్నారు. ఏఒక్క గౌడ కులస్తులు తాటిచెట్టు మీదినుంచి పడకుండా వారి రక్షణకోసం ప్రభుత్వం కాటమయ్య రక్షా కిట్స్‌ని రూపొందించిందని తెలిపారు. నిట్ వారు పరిశోధనలు జరిపి కాటమయ్య రక్షా కిట్స్‌ను తయారుచేశారని తెలిపారు. రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతీ గౌడకులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్ అందిస్తామన్నారు. ఈ కిట్స్ వాడకం గురించి శిక్షణ తీసుకొని దీనిని ఎలా వాడాలో అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల గణన తరువాతనే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని అనేక కార్పోరేషన్‌లను ఏర్పర్చినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ ద్వారా మరుగునపడుతున్న కులవృత్తులకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇచ్చి జీవనోపాధి అవకాశాలు మెరుగుపడేలా కృషిచేస్తామన్నారు. కులవృత్తిని అనుసరిస్తూనే మన బిడ్డలకు విద్యనుకూడా అందించాలన్నారు. బిడ్డల చదువు విషయంలో ఏ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఉన్నతమైన విద్యతో కుటుంబం దిశా దశ మారుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న 25వేల పాఠశాలల్లో 11వేల కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని మంత్రి తెలిపారు. పాఠశాలలు అన్నింటికి ఉచిత కరెంటు, తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే 19వేల మంది టీచర్లకు ప్రమోషన్‌లు కల్పించామన్నారు.

### మహానీయుల చరిత్ర ప్రతీ ఒక్కరికి తెలిసేలా కృషి చేయాలి..: ఎంపీ కడియం కావ్య

జనగామ జిల్లాలో ఎన్నో పోరాటాలు చేసిన మహానీయులు చాలామంది ఉన్నారని, అందరికి గొప్ప చరిత్ర ఉందని ఎంపీ కడియం కావ్య అన్నారు. మహానీయుల చరిత్ర ప్రతీ ఒక్కరికి తెలిసేలా కృషిచేయాలని, తెలంగాణ సాధించుకున్నాక వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరుపుకుంటూ స్మరించుకుంటున్నామని తెలిపారు. మహానీయుల చరిత్ర అడుగంటిపోకుండా వారి పోరాట పటిమలు భావితరాలకు తప్పకుండా తెలిసేలా కృషిచేయాలన్నారు. ప్రతీ ఒక్కరి సంక్షేమంకోసం ప్రభుత్వం ఆలోచించి అందుకు తగినట్లుగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు.

### జనగామ జిల్లా పోరాటాల గడ్డ.. : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా పోరాటాల గడ్డ అని ఇక్కడ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ మట్టిలోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్వం ఉందన్నారు. ఈ జిల్లాలో పుట్టడం మన అదృష్టం అన్నారు. చాలి ఐలమ్మ, దొడ్డికొమురయ్య, సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ లాంటి పోరాట యోధులకు మనం వారసులం అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో మనందరం ముందడుగు వేయాలన్నారు. లింగాల ఘణపురం మండలానికి సంవత్సరానికి రెండు చొప్పున ఆరు కమ్యూనిటీహాల్స్‌ను మంజూరు చేస్తానన్నారు. గౌడ కులస్తులు ఎవరైనాచెట్టు మీది నుంచి ప్రమాదవశాత్తు పడి మరణిస్తే నెలలోపు ఎక్స్‌గ్రేషియా వచ్చేలా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నిర్మాణాలు పూర్తి ప్రారంభానికి సిద్దంగా గోదాములు



ప్రభాతవార్త- దుగ్గొండి: రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గోదాములు నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి ఎదురు చూస్తున్నాయి. మండలంలోని నాచినపల్లి సహకార సంఘం పరిధిలో రెండు గోదాముల నిర్మాణానికి నాబార్డు ద్వారా రూ. 72లక్షలు మంజూరి అయ్యాయి. ఇందులో భాగంగా నాచినపల్లిలో రూ.36 లక్షల వ్యయంతో 500 టన్నుల సామర్ధ్యం గల గోదాము, అలాగే ఇదే సొసైటి పరిధిలో ఉన్నటువంటి తిమ్మంపేట గ్రామంలో రూ.36లక్షలతో 500 టన్నుల సామర్ధ్యం గల గోదాముల నిర్మాణము చేపట్టారు. పనులు చేపట్టి కొద్ది నెలల్లోనే నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి.

### ప్రారంభానికి ఎదురు చూపులు...

రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గోదాములు నిర్మాణాలు పూర్తికావడంతో ప్రారంభానికి ఎదురు చూస్తున్నాయి. ఈ గోదాముల్లో కావాల్సిన ఎరువులు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సొసైటి పరిధిలోని నాచినపల్లి, తిమ్మంపేట, తొగర్రాయి, రేకంపల్లి, లక్ష్మిపురం, పోనకల్, శివాజీనగర్, కేశవపురం, బిక్కాజిపల్లి, బందంపల్లి వంటి గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. నిర్మాణాలు పూర్తయి ఎరువులు విత్తనాలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడి ఎరువులు తెచ్చుకునేకంటే అందుబాటులో ఉన్న గోదాములు ఎంతో సౌకర్య మంటున్నారు. ఇలానే రానున్న రోజుల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఉపయోపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేయాలని రైతులు కోరుతున్నారు.

### త్వరలోనే ప్రారంభిస్తాం....

కాగా నాబార్డు, ప్రభుత్వ సహకారంతో గోదాం నిర్మాణం త్వరగా పూర్తి చేశామని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. త్వరలోనే గోదాములను ప్రారంభించి రైతుల సంక్షేమం కోసం పాటుపడుతామన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి

## తస్మాత్ జాగ్రత్త

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో మందుబాబులను కట్టడి చేసేందుకు గాను వరంగల్ ట్రాఫిక్ విభాగంలోకి బాడి వార్న్ కెమెరాలు వచ్చేసాయి. ఇకపై మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ తెలియజేశారు. టీసిటి పరిధిలో డ్రంక్ అండ్ డై తనిఖీతో పాటు శాంతిభద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదురయ్యే సమస్యలను దాడులను నియంత్రించి పోలీస్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు గాను పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయము నుండి మంజూరైన బాడి వార్న్ కెమెరాలను వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ ట్రాఫీక్ అధికారులకు అందజేశారు. కమీషనరేట్ పరిధిలోని మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు మూడు చొప్పున బాడీ వార్న్ కెమెరాలను అందజేయడం జరిగింది. ఇకపై నగరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు బాడీ వార్న్ కెమెరాలను ధరించి తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. తద్వారా తనిఖీల సమయంలో ఎవరైనా వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన దూషించిన, మరేతర విధులను ఆటంకపరిచే విధంగా ప్రవర్తించినా పోలీస్ అధికారి ఒంటివున్న కెమెరా సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రీకరించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు తనిఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అనువుగా వుంటుందని ఏసీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాళ్ఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, షాకూర్, నాగబాబుతో పాటు ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొన్నారు.



# కోనో కార్పస్ వలన కోటి జీవరాసులకు ప్రాణనష్టం సంభవిస్తుంది

## ఈ మొక్కతో కాన్సర్, అనారోగ్య సమస్యలకు వస్తాయంటున్న శాస్త్రవేత్తలు

## మొక్కను నరికివేయడంతో మళ్లీ చిగురిస్తున్న కోనోకార్పస్ వేర్లతో సహా తొలగించాలంటున్న ప్రజలు



మహబూబాబాద్, సెప్టెంబర్29, ప్రభాతవార్త: కోనో కార్సప్ మొక్కతో ప్రాణానికే నష్టం సంభవిస్తుందని శాస్త్రవేత్తలు సైతం హెచ్చరించిన సంగతి పాఠకులకు విదితమే. గత ఆరు నెలల క్రితం వార్త దినపత్రికలో ఇట్టి విషయాన్ని ప్రచురించగా స్పందించిన మహబూబాబాద్ మున్సిపాలిటి వెంటనే చెట్లను తొలగించారు. కాని చెట్లను పూర్తిగా తొలగించకుండా కట్ చేయడంతో దాని కండం నుండి మళ్లీ కోనో కార్సప్ మొక్క చిగురిస్తుంది. కోనో కార్సప్ మొక్క చుట్టూ ఎపుగా పెరుగడంతో ఆ చెట్టు గాలి పీలుస్తున్న ప్రజలకు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణనష్టమే కాకుండా కోటి జీవరాసులకు కూడా దీని వల్ల ముప్పు వాటిల్లుతుందని ఇటీవల కొంతమంది శాస్త్రవేత్తలు బహిరంగంగానే వెల్లడించారు. ఇప్పటికైనా సంబందిత మున్సిపల్ అధికారులు కోనో కార్పస్ చెట్లను వేర్లతో సహా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను తొలగించిన స్థానంలో పూలమొక్కలు, ఓషద మొక్కలు నాటాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ మొక్కల వలన ఆక్సిజన్ మెండుగా ఉంటుందని తద్వారా ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించవచ్చని అంటున్నారు.

# శాశ్వత కార్యదర్శిని నియమించేలా చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయినటువంటి చెన్నారావుపేటకు ఇంచార్జిలు కాకుండా శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో పలు విషయాలను వెల్లడించారు. చెన్నారావుపేటకు గ్రేడ్ వన్ కార్యదర్శి ఉండాల్సిందన్నారు. కొద్ది సంవత్సరాల నుండి తాత్కాలిక కార్యదర్శులతో గ్రామాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఐదు వేల జనాభ కలిగిన గ్రామంపై జిల్లా అధికారులు అశ్రద్ధ చేయడం తగదన్నారు. వివిధ అవసరాల కోసం



వచ్చే గ్రామస్తులు ఇంచార్జి కార్యదర్శులతో ఇక్కట్లు పడుతున్నామన్నారు. అంతేగాక గ్రామపంచాయతి సిబ్బందికి నెలల కొద్ది వేతనాలు అందడం లేదన్నారు. మండలంలో ఆదర్శంగా ఉండాల్సిన గ్రామం పేరుకుపోయిన సమస్యలతో సతమతం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాశ్వత కార్యదర్శిని నియమించాలన్నారు.

# వరంగల్ వార్త

## నన్నపునేని రవికుమార్ దశదిన కర్మకు ప్రతినిధుల హాజరు

### మాజీ ఎమ్మెల్యేకు ప్రముఖుల ఆత్మీయ పరామర్శ


**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు నన్నపునేని రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం ఆయన దశదిన కర్మకు వరంగల్ నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకర్లు, నరేందర్ అభిమానులు, వివిధ సంఘాల సభ్యులు, ప్రముఖులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నివాళ్లర్పించిన వారిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, స్వప్న, మాజీ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎంపి పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్లు మరుపల్లి రవి, ఉద్యమనేత నీలంరాజ్ కిశోర్, తూర్పు నియోజకవర్గ ప్రజలు, పెద్ద ఎత్తున హాజరై నరేందర్‌ను ఆత్మీయంగా పరామర్శించారు.





## పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకమండలి భాధ్యతల స్వీకరణ



**పరకాల,ప్రభాతవార్త:**

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.నూతన పరకాల వ్యవసాయ మార్కెట్ పాలకమండలి భాద్యతల స్వీకరణ సందర్భంగా ఆదివారం పరకాల ఆర్టిసి బస్ డిపో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు కాంగ్రేస్ పార్టీ నాయకులు నిర్వహించిన భారీ బైక్ ర్యాలిలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గ కమిటి పదవి భాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో పాటు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామక్రిష్ణ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్ధంగా కృషిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.రైతుల సంక్షేమానికి కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు.మార్కెట్ ఆవరణలో శిధిలావస్థలో ఉన్న గోదాములు పరిశీలించి తిరగి పునప్రారంబించేలా చర్యలు తీసుకుంటామన్నారు.పరకాల మార్కెట్‌కు కోల్డ్ స్టోరేజీ, వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి వైపు యువత చూపు

**గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

మానుకోట జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతున్నదని, బిజెపిలో చేరేందుకు యువత ఉత్సాహంగా ఉన్నారని ఆ పార్టీ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. గూడూరు మండలంలో కొనసాగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ప్రజలందరూ బిజెపిని స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని, జిల్లాలో 50వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతున్నదన్నారు. గ్రామగ్రామాన ప్రతి ఇంటికి వెళుతున్న పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణాలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తొమ్మిది నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణాలో కూడా ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్, మండల అధ్యక్షుడు గుండెబోయిన మల్లేష్, నాయకులు చెల్పూరి శ్రీశైలం, దోసపాటి శ్రీనివాస్, శ్రీనివాసచారి, గద్దం శ్రీను పాల్గొన్నారు.



## నేడు డిజిటల్ ఎక్స్‌రే ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



గూడూరు సిహెచ్‌సిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్‌రే యంత్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఈనెల 30న ప్రారంభించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పక్క రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఐఎఎస్ అధికారి చొరవతో దక్కన్ కెమికల్స్ వారు రూ.12.50 లక్షలు వెచ్చించి ఈ డిజిటల్ ఎక్స్‌రే విభాగానికి సంబంధించిన ప్రాసెసర్, మానిటర్ తదితరాలను సిహెచ్‌సికి ఇటీవల అందజేసారు. దానిని ఉపయోగంలోకి తెచ్చేందుకు తొలుత ట్రయల్‌రన్ నిర్వహించిన అనంతరం ఈనెల 30న ఈ యంత్రాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసారు. కాగా మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా ఈ యంత్రాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## గార్లపట్టణ రెండుశాఖల కార్యదర్శులుగా రామకృష్ణ, రమా

**గార్ల, సెప్టెంబర్29 ప్రభాతవార్త:**

గార్లపట్టణ సిపిఎం పార్టీ 2వశాఖ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన అలవాల రామకృష్ణ, మహిళా కార్యదర్శిగా తాళ్ళపల్లి రమా,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ మండలశాఖ తెలిపింది. ఆదివారం మండల కేంద్రంలోని కాగితం వెంకటినగర్, అక్కిసైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వరలింగం, చింతామౌనిక,ల అధ్యక్షతన జరిగిన పురుషులు, మహిళాశాఖ మహసభలో జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులాలు కందునూరి అనంతలక్ష్మీ, గుండా వెంకటరెడ్డి,లు పార్టీజెండాలను వేర్వేరుగా ఆవిష్కరించగా పార్టీ జాతీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాంఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం రెండుశాఖల కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శులు మాట్లాడుతు గార్ల పట్టణంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడమే కాక పార్టీ నిబంధనలకు అనుగుణంగా రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చూపేందుకు మావంతు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లానాయకులు భూక్య హరినాయక్, కందునూరి కవిత, మండల నాయకులు అలవాల సత్యవతి, వి.పెద్దవెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, కుంటా రామకృష్ణ, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

## శ్రీగోవిందరాజస్వామి ఆలయ రథసారధి అస్తమయం

### పరామర్శించి ఆలయ అర్చకులు



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

శ్రీగోవింద రాజ స్వామి దేవస్థానం రథసారథి ముదిరాజ్ కుల పెద్దలు వన్నాల పాపయ్య అనారోగ్యంతో శుక్రవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ గోవింద రాజస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, సీనియర్ నాయకులు మీసాల ప్రకాశ్‌లు వన్నాల పాపయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నాల పాపయ్య గోవిందరాజ స్వామి రథోత్సవ సందర్భంగా అతను స్వామివారి సేవలో ఎంతోమంది యువకులతో రథాన్ని పురవీధుల గుండా ఎంతో విజయవంతంగా యాత్ర సాగేలా సహకరించే వాడని అన్నారు. అదేవిధంగా ముదిరాజ్‌ల కులపెద్దగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి ఎన్నో సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే వారని అన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నర్రా సత్యం, షాబోదు యోగి, తోట శ్యామ్, నరేష్, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**కేసముద్రం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని తావుర్యాతండాలో ఉన్న దుర్గామాత గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, టిజిహెచ్‌సిఎల్ ఎస్ఇ ఎం చైతన్యకుమార్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకోట జిల్లాలోనే అతి పెద్ద దేవాలయంగా ఉన్న దుర్గమ్మ గుడి దేవాదాయశాఖ పరిధిలో కొనసాగుతున్నదని, ప్రతి సంవత్సరం ఈ గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో ఈ సంవత్సరం కూడా తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రు, భూక్య నెహ్రూ, రామచంద్రు, జాటోతు వెంకన్న, భూక్య యాకుబ్, భానోతు దేవా, భూక్య రమేష్, రెడ్యా, మోతీలాల్, మాంజా, శ్రీనివాస్, శివాజీ, రాజు, లక్ష్మణ్, దశరథం పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లు పరిశీలన



<u>*పాలకుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>
పాలకుర్తి మండలకేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ చెరువు దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న ఆదివారం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు అధికారులతో బతుకమ్మ పండుగ పట్టణకేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూలకుండీలు, విద్యుత్ లైట్లు, పాలకుర్తి చెరువు దగ్గర ఒక చిన్నకుంటలాగా ఏర్పాటుచేసి దానిలోనీరు నింపాలని అధికారులకు తెలియచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భైరు బార్గవ్, పెనుగొండ రమేష్, కామరపు సునీల్, ఆకుల నాగరాజు, జీడి సోమన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జి జనార్దన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

<u>*తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు రాధికా, స్పందన ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ మండల యువనాయకులు బైకాని బాలరాజ్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి గాను 50కేజీల బియ్యంను, సరిపడ నగదును సాయంగా అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, అర్జుల సుధాకర్‌రెడ్డి, ఎండి.యాకూబ్, శ్రావణ్‌రెడ్డి, తలకొక్కుల రవీందర్, దామెర ప్రసాద్, కొయ్యడరాజు, మైఖేల్, ప్రభాకర్, థామస్, సుంకరి యాదగిరి, బత్తుల వెంకటేశ్, అశోక్, సుధాకర్, గన్యా, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో సత్తా చాటిన పాలకుర్తి ప్రభుత్వ గురుకుల బాలికలు

<u>*పాలకుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



పాలకుర్తి మండలకేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలస్థాయి బాలికల క్రీడలు మండలకేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలోజరిగాయి. ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఈక్రీడా పోటీలలో మండలంలోని 20ప్రభుత్వ పాఠశాల బాలికలు పాల్గొన్నారని తెలిపారు. పాఠశాల, కళాశాల బాలికలు అండర్ 17స్థాయి కబడ్డీలో మొదటి బహుమతి సాధించగా అండర్-17స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమతి, అండర్ 14స్థాయిలో ఖోఖోలో రెండవ బహుమంతి సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు క్రీడలలో తమ అద్భుత ప్రతిభ కనబర్చే విధంగా తయారుచేసిన స్తానిక పీఈటీ పీడీలను అభినందించారు.

## పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

<u>*తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన గొంతుక వినిపించింది సీపీఎం పార్టీ మాత్రమేనని, కార్యకర్తలు పార్టీని బలోపేతం కోసం సైనికుల్లా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆదివారం పిలుపునిచ్చారు. తరిగొప్పుల మండలం పోతారం గ్రామంలోసీపీఎం గ్రామశాఖ మహాసభ ప్రారంభ సూచికగా పార్టీజెండాను రాపర్తి రాజు ఆవిష్కరించారు. గ్రామంలోపెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం సీపీఎం సీనియర్ నాయకులు నారోజు రామచంద్రం అధ్యక్షతన నూతన గ్రామశాఖ కార్యదర్శిగా సుంకు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో రాపర్తిరాజు పాల్గొని మాట్లాడారు. సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, నాయకులు సుంకు రాజు, ఎండబట్ల కుమారస్వామి, కనకయ్య, శ్రీను, సోమరాజు, బాలరాజు, సాయిలు, బాలయ్య, పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం

<u>*బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ నాల్గవ గ్రామశాఖ మహాసభల సందర్భంగా అహల్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రి అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజాసమస్యల ఎజెండాగా పనిచేసే సీపీఎం పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో సీపీఎం పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సీపీఎం పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు. కేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు, బచ్చన్నపేట కార్యదర్శిగా శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇమ్మడి గాల్‌రెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి, జైపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహులు, లక్ష్మణ్, తుడుం మధు, అనిత పాల్గొన్నారు.

# చిన్నప్పటినుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

<u>*బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామంలో పరిచయం చేయడం జరిగింది. చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని, భగవద్గీత చదివి అందులో సారాంశాన్ని అర్థం చేసుకొని ధర్మబద్ధమైన జీవితం సాగించాలని శ్రీకృష్ణ భగవానుడు స్వయంగా పరమాత్మ అంశయే భూమి మీద పుట్టి ఈ జగత్తుకు తన సందేశాన్ని భగవద్గీత ద్వారా తెలిపారు. అటువంటి పరమ పవిత్రమైన భగవద్గీతను మన జీవితాల్లోకి ఆహ్వానించి ప్రతీ ఇంటిలో ఉంచుకొని చదివి జీవితంలో ఆచరించాలని ముఖ్యమైన యోగములు చేస్తూ మోక్షం పొందుటకు ప్రయత్నం చేయాలని తెలిపారు. నేటి కాలంలో మానవుడు ప్రపంచ కార్యక్రమాల్లో మునిగి తేలుతూ దైవాన్ని మరిచిపోతున్నాడని నిరంతరం ఆశతో కూడినటువంటి గుణాల చేత చిక్కి డబ్బు సంపాదన వెంట పరిగెడుతూ దైవము చెప్పిన విషయాన్ని మరిచిపోయి దైవధ్యాస మరిచిపోయి అనేక పాపకార్యములు చేస్తున్నారని అటువంటివారు తప్పకుండా భగవద్గీత చదివి ఆత్మజ్ఞానము తెలుసుకోవాలని కోరారు. జ్ఞానవేదిక భువనగిరి, చేర్యాల, జనగామ, తొర్రూరు కమిటీ సభ్యులు దేవేందర్, లతా, పంచాక్షరి, లావణ్య, రామరాజు, కవిత, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మీనారాయణ, మధుకర్, కోటి, లింగస్వామి, రమాదేవి, శ్రీజ, ధనలక్ష్మి, శివరామకృష్ణ, సుకన్య, రామకృష్ణ, సూరజ్, జయమ్మ, రాజేశ్వరి, భావన, యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## వాసవి వనిత క్లబ్ గెలాక్సీ జనగామకు అవార్డుల పంట

<u>*జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



సికింద్రాబాద్ తాజ్ మహల్‌హోటల్‌లో ఆదివారం జరిగిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్‌లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటుచేసిన సేవలను గుర్తించి బ్లడ్ డొనేషన్, ప్లాంటేసన్, డాన్ టు డేస్‌ప్రోగ్రాం సీడ్ బాల్స్ ఇంకా ఇతర కార్యక్రమాలను జనగామలోనిర్వహించినందుకు గాను రానిసుబోదోత్సవం ప్రోగ్రాంలో అవార్డులను అందచేశారు. ఈసందర్భంగా ప్రెసిడెంట్ పూసనాల శ్రీవల్లి, గాదె పావని, బజ్జూరి పావని లను రీజియన్‌చైర్మన్ సుబోధ గుప్తా, విట్యాల రమేష్, భానూరి నరసింహులు, మహంకాళి ఉమామహేశ్వర్ గుప్తా, గందే వేణు, ఐత శ్రీకాంత్ అభినందించారు.

## రాష్ట్ర స్థాయి జానపద నృత్య పోటీలకు వావిలాల విద్యార్థులు

<u>*జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>



జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో విద్యాశాఖ ఎస్సీఈ ఆర్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలలో పాలకుర్తి మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ వావిలాల విద్యార్థినిలు ప్రథమస్థానంలో నిలిచి వచ్చేనెలలో రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో జరగబోయే పోటీలలో పాల్గొననున్నారని డీఈవో కె కె.రాము తెలిపారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ జానపదమంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాల కలయికను ప్రతిబింబిస్తాయని తెలిపారు. విద్యార్థులకు విభిన్న సంస్కృతుల పట్ల అవగాహన కూడా ఏర్పడుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కొనుకటి రాణి, సభ్యులు మహాత్మా హెల్పింగ్‌హానయండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య విద్యార్థులను, పోటీకి విద్యార్థులను ప్రోత్సహించిన బి.కవిత, ఉపాధ్యాయులను అభినందించారు.

## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

<u>*బచ్చన్నపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :*</u>
మండలంలోని కొన్నె గ్రామంలో వేముల సురేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా శివకుమార్‌గౌడ్ కుటుంబ సభ్యులకు సురేష్ అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో వేముల శ్రీనివాస్, కులకుంట్ల స్వామ, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దసరా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-మున్సిపాలిటీ అధికారుల**

**సమీక్షలో ఎమ్మెల్యే దొంతి**

*నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణలో అతిపెద్ద పండుగైనటువంటి సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు పట్టణంలోని సానిటేషన్, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యాలపై దిశా నిర్దేశం చేస్తూ పట్టణంలో పరిశుభ్రతతో పాటు ప్రజలకు మంచినీటి సౌకర్యాలు అందించుటకు అధికారులు కృత నిశ్చన్తో పని చేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడుతుందని అన్నారు. మంచినీటి సౌకర్యం కొరకు అమృత్ పథకంలో 30 కోట్ల రూపాయలు మంజూరు వచ్చిందని పట్టణంలో గతంలో నిర్మించిన ట్యాంకులతో పాటు నూతన ట్యాంకు నిర్మాణం పరితకతను పూర్తి చేయాలని గతంలో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని అన్నారు. మురికి కాలవలు రోడ్డు శుభ్రం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వాతావరణంలో అందించాలని దిశ నిర్ధేశం చేశారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ సద్దుల, బతుకమ్మ దసరా ఉత్సవాలను యధావిధిగా నిర్వహించాలని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచి విద్యుత్ కాంతుల్లో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ ఈ.జోన్న, ఏఈ రాజేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, ఓర్సు అంజలి, శానిటేషనన ఇన్‌స్పెక్టర్ నాగరాజులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉద్యమకారున్ని పరామర్శించిన టఫ్ సభ్యులు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు రచయిత కవి ఉపాధ్యాయుడు కందుల గోవర్ధన్‌ను ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయనను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఆకుల సాంబరావు జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్ తెలంగాణ ఉద్యమ ఆకలి కేకల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల పవన్‌ను ఆదివారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ కాలంలో ప్రత్యేకతను చాటుకునే విధంగా అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన బృందంలో గోవర్ధన్ సార్ పాలు పంచుకొని ఎగిసిపడే సముద్ర కెరటంలా తమకు సహాయ సహకారాలు అందించాడని వారు గుర్తు చేయడంతో పాటు గతంలో జరిగిన అనేక అద్భుత గట్టాలను గోవర్ధన్ సార్‌తో టప్ బృందం గుర్తు చేసుకున్నారు. అనంతరం గోవర్ధన్‌సార్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మెలుకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

*నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



మెలుకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని బయో ఫ్యాక్టర్ ఏఎస్ఎం గోపగాని శ్రీనివాస్ అన్నారు. బయో ఫ్యాక్టరీ వారి రైతు అవగాహన సదస్సు బాంజిపేట గ్రామంలో నిర్వహించగా ఈ సమావేశంలో 80 మంది రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కెమికల్ ఫర్టిలైజర్‌తో పాటు జీవన ఎరువులు, కలిపి వాడుకుంటే భూమి యొక్క పిహెచ్ లెవల్ పెరుగుతుందని సారవంతంగా నేల తయారువతుందని మిర్చి రైతులకు పసుపు వరి రైతులకు బయో ఫ్యాక్టరీ వారి ప్రొడక్టులు గురించి విశ్లేషించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో భాగంగా రైతులకు బయో ఫ్యాక్టరీ వారి ప్రొడక్టులు లక్కీ డ్రా చేయడం జరిగిందని, దీనిలో ఫస్ట్ విన్నర్ వాంకుడోతు గణేష్, ఎన్‌పీకే బయో ఫ్యాక్టర్ ట్రిబుల్ యాక్షన్ ప్రోగ్రాం 2 విన్నర్ మేకల రాజు, బయో ఫ్యాక్టరీ వారి ఆధార్ గోల్డ్ 4 కేజీ త్రీ విన్నర్ అజ్మీర నెహ్రు బయో ఫ్యాక్టరీ వారి నూనరటీ టౌన్. 4 విన్నర్ కుక్కమేడి అశోక్ బయో ఫాక్టరీ వారి పెంటాజియా వీరికి శ్రీనివాస్, రాము నర్సంపేట, వెంకటేశ్వర ఏజెన్సీ ద్వారకపేటరోడ్ నందు రైతులకు అందించి ఫ్యాక్టర్ కంపెనీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

**-ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు**

*ఖానాపురం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని గుగులోతు రామస్వామినాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం కార్యాలయం ఆవరణంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపురం సహకార సంఘం అభివృద్ధి చేస్తామని రైతులకు ఎరువుల అమ్మకంలో గాని కొనుగోలు కేంద్రంలోని జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రైతులకు ఎరువుల వరి ధాననయం కొనుగోలు కొరకు అనునిత్యం సహాయ సహకారం అందిస్తామని సంఘ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో బుధరావుపేటలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎంపిటిసిలకు మాజీ సర్పంచ్లకు మెమోంటోతో చాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవినేని వేణుకృష్ణ, వై.అంజనేయులు, సీఈవో డైరెక్టర్ సునీత, సాంబయ్య, రాజు, కుమారస్వామి, అచ్యుతం రవీందర్‌రావు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్‌లు సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలి

*నెక్కొండ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



ప్రభుత్వ భూమిని కాపాడాలని నెక్కొండ పట్టణంలోని హనుమాన్ బజార్‌కాలనీ వాసులు ప్రభుత్వాన్ని ఒక ప్రకటణ ద్వారా కోరారు. ఆక్రమణకు గురువుతున్న భూమిపై వారు విలేకరులతో మాట్లాడుతూ నెక్కొండ పట్టణ కేంద్రంలోని హనుమాన్ బజార్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి సుమారుగా 180 గజాల స్థలం ఉంది. రోడ్డు నుండి దక్షిణ పడమర జంపాల శ్రీనివాస్, తూర్పు సీసీ రోడ్డు ఉత్తరం, సీసీ రోడ్డు హద్దులు ఉన్నాయి. అట్టి ప్రభుత్వ భూమికి హద్దుల ప్రకారం గతంలో తాజా మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్‌రెడ్డి, వి దివంగత మాజీ వైస్ ఎంపిపి రామారపు పుండరీకం అట్టి ప్రభుత్వ భూమికి ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిస్తూ ఫెన్సింగ్ నాటించారు. కానీ అట్టి పెన్సింగ్, బోర్డును ఏడాది క్రితం యాదవ సంఘానికి చెందిన పలువురు తొలగించి ఎత్తుకెళ్లిన ఆనవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న జంపాల శ్రీనివాస్ తండ్రి యాకయ్యకు చెందిన 76 గజాల స్థలం మాత్రమే మరో ద్దరికి అమగా వారి నుండి యాదవ సంఘానికి చెందిన కొందరు 76 గజాలు మాత్రమే కొనుక్కొని దీన్ని వెంబడి ఉన్న ప్రభుత్వ భూమిని కలుపుకొని 130 గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకొని అట్ట మొత్తం ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడి గ్రామపంచాయతీ ఆధీనంలో వచ్చేలా అధికారులు చర్యలు తీసుకొని పెన్సింగ్ జాలి ఏర్పాటు చేసి కాపాడాలని కాలనీవాసులు ఎస్.సారమ్మ, గంధం రాజు, సతీష్, వినయ్, వెంకటేశ్వర్లు, శ్రీను, ఈ.రాజు, అశోక్ తదితరులు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు ఆర్థిక భరోసా

**-మహిళా అధ్యక్షురాలు పద్మ**

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



గత ప్రభుత్వాల కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం మహిళలచే కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి, గృహజ్యోతి, గృహలక్ష్మి వంటివి అమలయ్యాయన్నారు. త్వరలోనే దసరా కనుకగా ఇందిరమ్మ ఇండ్లతో పాటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వస్తాయన్నారు. మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు దోని కమలమ్మ, బాదావత్ వీరు, లావుడ్య వెంకన్న, చెక్క రమ, హంస మల్లికాంబ, రేణుక, సునీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వీధి లేట్లు ఏర్పాటు చేయాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

గ్రామాల్లో వీది లేట్లను ఏర్పాటు చేసి సౌకర్యాలను కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం సిపిఎం గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి సంవత్సరం గడుస్తున్నా సైడుబర్మ్‌లు పోయాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు రాకపోవడంతో అందకారంగా ఉందన్నారు. వెంటనే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. ప్రజలకు ఇచ్చిన పంట రుణాలను రెండు లక్షల వరకు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సబ్సిడీ రూ.500 అమలు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు హామి ఇచ్చిన సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పునాస సీజన్ పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు రైతు భరోసా ప్రారంభం కాలేదని వెంటనే రైతులకు హామి ఇచ్చిన విధంగా ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు కూడా గ్రామ సభ నిర్వహించి రైతు భరోసా అందించాలన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు నిర్మాణం చేపట్టి వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య సమ్మయ్య, నాయకులు దొనపాటి సంజీవరెడ్డి, బోల్ల సాంబయ్య, అక్కపెల్లి సుధాకర్, నల్లగొండ మొగిళి, గిన్నె సాంబయ్య, జట్టబోయిన జనయ్య, శివరాత్రి సాంబయ్య, నల్లగొండ కోటి, మొగిళి తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

## -యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి డిమాండ్

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఖమ్మంలో ప్రభుత్వ యూనిర్శిటీ ఏర్పాటు ఈ విద్యా సంత్సరమే ప్రకటించాలని లేదా జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కలిపి క్లస్టర్ యూనివర్శిటీగా వెంటనే ప్రకటించాలని, యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ డిమాండ్ చేసింది. అందుకోసం స్థానిక మంత్రులు కృషి చేయాలని కోరారు. ఆదివారం సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన స్థానిక విడిఓ కాలనీలో జరిగిన కార్యవర్గ సమావేశం ఈ మేరకు తీర్మానించింది. సమావేశ వివరాలు విలేకరుల సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్‌కుమార్ పత్రికలకు వెల్లడించారు. ఇటీవల జరిగిన యస్ఆర్‌బిజియన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కళాశాల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినున్నట్లు వారు తెలిపారు. యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలలో 13పిజీ కోర్సులు నిర్వహిస్తున్నప్పటికీ వసతులు తరగతులకు లేకపోవడం శోచనీయమన్నారు. ఖాళీ చేసిన కూరగాయల మార్కెట్ స్థలం కళాశాలది కళాశాలకిచ్చి దానిలో బిజీ తరగతులు కోసం లెక్చరర్ వాళ్లు నిర్మించాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు, ఐటి హబ్‌లను విశాలమైన ప్రదేశాలకు తరలించే పక్షంలో ఆ భవనాలను యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. అనేక ఏండ్లుగా చెల్లించిన కూడా బిల్డింగ్ అద్దె ఉన్నతాధికారులు వద్ద పోగుపడి ఉన్నందున కళాశాల మరమ్మత్తులు కొరకు దానిని కళాశాలకు విడుదల చేయాలని కోరారు. కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు పేరును ఇల్లెందు క్రాస్‌రోడ్డు లేదా లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. యస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదల, అభివృద్ధి కోసం పూర్వవిద్యార్థిసంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. కార్యవర్గ సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గ సభ్యులు యస్. మణిభూష నాచారి,యం.గుట్టయ్య, ఊడుగు వెంకటేశ్వర్లు, నాళ్ల భానుచందర్, కటెకోల చిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పన్ను ఎగవేత..!

- వినియోగదారులకు శఠగోపం..!!
- దమ్మపేటలో ఓ ఆటో మొబైల్ నిర్వాహకుని అక్రమ దందా.!
- దర్జాగా ద్వితియ శ్రేణి వస్తువుల విక్రయాలు
- ప్రభుత్వానికి పున్నులు చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం
- సేల్ టాక్స్ అధికారులకు ఏడాదికి రెండు సార్లు ముడుపులు,.?





**దమ్మపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

దర్జాగా సెకెండ్ క్వాలిటీ వస్తువలను విక్రయిస్తూ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తూ జీరో దందాకు పాల్పడుతూ ప్రభుత్వానికి పన్నులు ఎగవేసి వినియోగదారులకు చుక్కలు చూపిస్తూ శఠగోపం పెడుతున్న వైనం ఇది. దమ్మపేట మండల కేంద్రంలో వెంకటలక్ష్మి ఆటోమొబైల్ నిర్వహిస్తున్న వ్యాపారి ఢిల్లీ, ముంబాయి, హైదరాబాద్, విజయవాడ ఆటోనగర్ నుండి ఎటువంటి అనుమతులు లేని ద్విచక్రవాహనం మొదలు కొని ట్రాక్టర్‌ల స్పేర్ పార్ట్‌ల వరకూ విక్రయాలను ఎటువంటి బిల్లులు లేకుండా యదేశ్చగా నిర్వహిస్తున్న వైనం ఇది. దమ్మపేట మండలం ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అమాయక గిరిజనులనే లక్ష్యంగా చేసుకొని వారు అవసరాలను ఆసరాగా చేసుకొని రైతుల తాలూకా అవసరాలను లక్ష్యం చేసుకొని నాసిరకపు ఆటో స్పేర్ పార్ట్‌లను వినియోగ దారులకు అంటకడుతుండటమే కాకుండా ఏ స్పేర్ పార్ట్‌కి వినియోగదారులకు బిల్లులు ఇవ్వక పోవడం వారు ఆటోలు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్‌లు మరలా మరలా మరమ్మత్తులకు గురి కావడంతో తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి నాసిరకం స్పేర్ పార్ట్స్‌ను చౌక ధరలకు కొని అధిక ధరలకు విక్రయించడమే కాకుండా బిల్లులు ఇవ్వకుండా దోచుకుంటున్నారని మందలపల్లికి చెందిన నాగేశ్వరరావు అనే రైతు, పట్వారిగూడెం గ్రామానికి చెందిన రమేష్ ఆటో కార్మికుడు, అచ్యుతాపురానికి చెందిన ఏసు అనే మరో కార్మికుడు, లింగాలపల్లికి చెందిన సూరయ్య, చెన్నయ్య అనే రైతులు ప్రభాతవార్త వద్ద ఈ ఆటోమొబైల్ చేస్తున్న మోసాన్ని తెలియజేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే స్పేర్ పార్ట్స్‌కు ఎటువంటి బిల్లులు లేకుండా ఇక్కడకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారని దీనిపై సేల్ టాక్స్ అధికారులు ఈ వ్యాపారిపై ఉదాసీన వైఖరితో పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని వాహనాలకు సంబంధించి విడి పరిక రాల కొరత తీవ్రంగా ఉండటంతో వినియోగదారులు చేసేది ఏమీ లేక ఈ వెంకటలక్ష్మి ఆటోమొబైల్స్ వద్దకు తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చినప్పుడు వినియోగదారుల నుండి బిల్లులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని వారు పేర్కొన్నారు. వెంకట లక్ష్మి ఆటోమొబైల్ వ్యాపారిపై అధికారులు ఎవ్వరూ పట్టించుకోక పోవడం ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటంపై కొంతమంది వినియోగదారులు ప్రభాతవార్తకు సమాచారం అందించారు. దీనిపై గత కొంతకాలంగా ప్రభాతవార్త నిఘా పెట్టడంతో కొన్ని విషయాలు బయటకు వచ్చాయి. ఈ వ్యాపారి కొందరి మధ్యవర్తుల ద్వారా వాహనాలకు సంబంధించిన విడి పరికరాలను స్మగ్లర్‌ల వద్ద నుండి కొనుగోలు చేస్తాడని కొనుగోలు చేసే దానికి ఎటువంటి బిల్లులు ఉండవని నామమాత్రంగా 1 లేదా 2 వస్తువులకు బిల్లులు తీసుకువచ్చి వాటి ద్వారా మిగతా వస్తువులను అక్రమంగా ఈషాప్‌కు తరలిస్తున్నారని ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలపై సేల్ టాక్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించక పోవడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుందని వినియోగ దారులు స్పష్టం చేస్తున్నారు. ఇంజన్ ఆయిల్‌పై ఈ వ్యక్తి పూర్తి స్థాయిలో అక్రమ దందా నిర్వహిస్తున్నాడని టిన్‌పై ఉండే లేబుల్‌కి దానిలో ఉండే ఇంజన్ ఆయిల్‌కు ఏ మాత్రం సంబంధం ఉండటం లేదని దీంతో వాహనాలు కొద్ది కాలానికే మరమ్మత్తులకు వస్తున్నాయని సెకెండ్ హ్యాండ్‌కు కూడా అమ్మబయే పరిస్థితి లేదని పలువురు తెలియజేస్తున్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయానికి ట్రాక్టర్‌ల ద్వారా ఉపయోగించే పరికరాలను సైతం అత్యధిక రేట్లు తీసుకొని నాసిరకం బ్లేడ్‌లు, డిస్కులు ఇవ్వడం వల్లన వాటితో రైతులు వ్యవసాయం చేయలేక సత్తుపల్లి, కొత్తగూడెం ఇతర ప్రాంతాలకు వెళ్ళి నేరుగా కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఈ వ్యాపారి ఎంఆర్‌ఎఫ్ టైర్‌ల షోరూమ్‌కు ఎటువంటి అనుమతులు లేక పోయినా ఆ కంపెనీ లెటర్ ఫ్యాడ్‌పై అమ్మకాలు కొనసాగిస్తూ ఎంఆర్‌ఎఫ్ లోగోతో బిల్లులను సైతం ఇస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. ఖమ్మం జిల్లా వివిఎంబంజర్‌లో ఉన్న ఎంఆర్‌ఎఫ్ టైర్స్ షోరూమ్ నుండి సరుకును ఇక్కడకు తీసుకువచ్చి షోరూమ్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తూ వినియోగదారుల నుండి ఇష్టానుసారంగా డబ్బులు దోచుకుంటున్నారని దీనిపై సేల్స్‌టాక్స్ అధికారులు దృష్టి పెట్టాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు. గతంలో ఎంఆర్‌ఎఫ్ టైర్‌లు కంపెనీకి చెందిన కొంతమంది అధికారులు దమ్మపేట మండల కేంద్రంలో వెంకటలక్ష్మి ఆటో మొబైల్స్ యజమాని అనుమతులు లేకుండా కనీసం అక్కడ డిస్ట్రిబ్యూటర్ లేకుండా ఎంఆర్‌ఎఫ్ టైర్‌లు అమ్ముతూ తమ సంస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్నాడని ఆ వ్యాపారి షాప్‌ని పరిశీలించడానికి వచ్చే సందర్భంలో విషయం తెలుసుకున సదరు వ్యాపారి అక్కడ ఉన్న ఎంఆర్‌ఎఫ్ బోర్డులు, హోర్డింగ్‌లను ఆగమేఘాల మీద తొలగించి షాప్‌పై భాగంలో కనబడకుండా ఉంచినట్లు ప్రత్యక్ష సాక్షులు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ విషయంపై సదరు వ్యాపారిని ప్రభాతవార్త ప్రశ్నించగా తాను సంవత్సరానికి రెండుమార్లు భారీ మొత్తంలో సేల్‌టాక్స్ అధికారులకు ముడుపులు చెల్లిస్తానని జిఎస్‌టి విషయంలో తన ఆడిటర్ చూసుకుంటాడని ఇది అందరూ నిర్వహించే అక్రమ వ్యాపారమే అని అధికారులు, ఆడిటర్‌ల సపోర్ట్ ఉన్నంత వరకూ తనకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆశ్చర్యకరమైన సమాధానం తెలియజేశాడు. ఈ విషయంపై హైదరాబాద్ జిఎస్‌టి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నిఘా ఎఎస్‌పి స్థాయి అధికారి ప్రభాతవార్తతో మాట్లాడుతూ దమ్మపేట వెంకటలక్ష్మి ఆటో మొబైల్స్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని తాము దానిపై దృష్టి సారించామని అన్నారు. వినియోగదారుల నుండి కూడా జిల్లా సేల్ టాక్స్ అధికారులకు సైతం పిర్యాదులు అందాయని ఈ ఆటోమొబైల్స్‌పై సేల్‌టాక్స్ అధికారులను అప్రమత్తం చేసి జిల్లా స్థాయి జిఎస్‌టి అధికారులతో సమన్వయ పరిచి చర్యలు తీసుకుంటామని అవసరమైతే చట్ట ప్రకారం షాప్‌ను సీజ్ చేసి ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తున్నందుకు, వినియోగదారులను మోస గిస్తున్నందుకు అరెస్టులు సైతం చేస్తామని స్పష్టం చేశారు.

# మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం

## -పేదల ప్రజల కడుపు నింపుతున్న వైనం

## -148వ వారానికి చేరిన ఘనకార్యం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని ప్రముఖులంతా కలిసి తమ సహృదయంతో పేద ప్రజలు కడుపు నింపాలనే ఆకాంక్షతో ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమం చేపట్టే బృహత్తర కార్యాన్ని తలపెట్టారు. తమ స్నేహితుల, బంధువుల శుభకార్యాలకు తమను దాతలుగా ప్రోత్సహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ఈ తరుణంలో 29వ తేదీ నాటికి 148వ వారం ఈ కార్యం సాగింది. ఆదివారం మద్ది వెంకటేశ్వరెడ్డి జ్ఞాపకార్థం ఆయన తల్లి మద్ది నర్సమ్మ, కుటుంబసభ్యుల ఆర్థిక సహాకారంతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200ల మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ బాధ్యతగా పేదలకు సహాయం అందించాలని మీ కోసం మేమున్నాం టీం చైర్మన్ లయన్ నీలిప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అన్నదాతల కుటుంబసభ్యులు మద్ది లక్ష్మీ, నరసింహారెడ్డి, పరిటాల రమణ, ముమ్మనేని అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, పుప్పాల వెంకటరమణ, దొడ్డి రమణారావు, సూరిబాబు, కొమరవరపు రవి, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

దసరా పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్



పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు సాయంకాల వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహకులు బాలశౌరి, అప్పిరెడ్డి, అచ్చయ్యలు మాట్లాడుతూ 45రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం 80 ఫీట్ల జాయింట్ వీల్, బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖ ద్వారం, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, క్రాస్ వింగ్‌తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపుమురళి, పాలెపు వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు బిగ్‌షాక్..

## భారీగా పెరిగిన ధరలు

**కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

సామాన్యులకు మరోసారి బిగ్‌షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై రూ. 20 నుండి 45 వరకు, వెల్లుల్లి కిలో రూ. 300 నుంచి 360, అల్లం కిలో రూ. 100 నుంచి రూ. 150, ఎండు మిర్చి రూ. 200 నుంచి రూ. 240కు, పెసరపప్పు రూ. 150, మినపప్పు రూ. 135, కందిపప్పు రూ. 150 నుంచి రూ. 175కు పెరిగాయి. ఉల్లి ధరలు కేజి రూ. 60కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

**-ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్**

మహబూబాబాద్, సెప్టెంబర్29,(ప్రభాతవార్త): మున్సిపాలిటి పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన రైతులు అధైర్య పడొద్దని అండగా ఉంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం తండాకు చెందిన భూములను రైతులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. తండా ఆవరణలో ఉన్నటువంటి రైతుల భూములను అన్యాయంగా



ప్రభుత్వం జప్తు చేస్తుందని తండావాసులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. దీంతో ఎమ్మెల్యే జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ను కలిసి మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, రైతులతో గొడవలకు దిగొద్దని అన్నారు. రైతులు ఎవరు కూడా క్షనికావేశాలకు లోనుకాకుండా న్యాయపరంగా పోరాడాలన్నారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నెహ్రూనాయక్

కురవి, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):



మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోతు నెహ్రూనాయక్ ఆదివారం వెంకన్న భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

బయ్యారం, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):



మండలంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకుడు గోళి మధుసూదన్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు చేసిన వారికే పార్టీ పదవులు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామిలను విస్మరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గత 50సంవత్సరాల్లో దేశానికి దేసింది ఏమి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా 2లక్షల రైతురుణమాపి చేయలేదని గత తొమ్మిది నెలల పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. దీనికి నిరసనగా హైదాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో రెండు రోజుల దీక్ష చేపట్టనున్నట్లు ఈ దీక్షకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్, విశ్వేశ్వర్‌రావు, వీరబాబు, నాగరాజు, కొమ్మురాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**

బయ్యారం, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):



రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న వెంటనే రెడ్డిలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్నదమ్ములుగా కలిసుండే బిసిల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గెలిపిస్తే ఓసి ఓట్లతో గెలిచి ఇప్పుడు గెలిచాక ఓసిల ఓట్లు వద్దు అనడం సిగ్గుచేటన్నారు. రెడ్డిల ఎదుగుదలను ఓర్వలేక మాట్లాడుతున్నాడని దిగజారుడు మాటలను మానుకోవాలని దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువాలని సవాలు విసిరారు.

## ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ నూతన మండలశాఖ ఏకగ్రీవం

గార్ల, సెప్టెంబర్29 (ప్రభాతవార్త):



తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ మండల నూతనమండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం తెలిపింది. ఆదివారం మండల పరిధి గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘం సమావేశానికి సంఘం రాష్ట్ర బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, వాసం నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షం, ప్రధాన కార్యదర్శి కల్తిభాస్కర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం చేసినట్లు, మండల అధ్యక్షులుగా జబ్బావీరస్వామి, ప్రధానకార్యదర్శిగా కబ్బాకుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఊకే సారంగపాణి, మహిళా కార్యదర్శిగా ఉండం శోభారాణి, కోశాధికారిగా ఎట్టిరాందొర,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర,జిల్లాబాధ్యులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిద్దబోయిన జోగయ్య, బయ్యారం మండల బాధ్యులు గీతపల్లి కృష్ణ, చంచురవీందర్, పూనెంరవికుమార్,లు పాల్గొనగా వారితో కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. ఆదివాసి టీచర్ల సమస్యల సాధనకోసం కృషి చేస్తు, ఆదివాసీ సమాజచైతన్యానికి కూడ కృషి చేయాలని, నూతన కమిటి సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. సిపిఎస్‌ను రద్దుపరిచి పదవివిరమణ పొందనున్న ఉపాధ్యాయులకు భవిష్యత్‌పై బరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో బదిలికాబడి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి అనంతరం ఉపాధ్యాయుల సర్దుబాటును అమలు చేయాలని, అసంబద్దంగా ఉన్న జీఓ నంబర్25ని రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్ట్లను, సహాయక ఉపాధ్యాయుల పోస్టులతో నియమించి విద్యార్థుల సంఖ్యనుబట్టి అదనపు ఉపాధ్యాయులను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## తెలుగుదేశం నాయకులు మృతి

గార్ల, సెప్టెంబర్29 (ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకులు, ముల్కనూరు గ్రామ మాజీసెక్రటరీ వంకాల ఎల్లయ్య(66) అనారోగ్యంతో మృతిచెందగా మండల తెలుగుదేశం పార్టిత్రివిధగ్రాంతిని వ్యక్తం చేశారు. మండల పార్టి అధ్యక్షులు యనమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పార్టి జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి పార్టి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయన మృతి పార్టికి తీరనిలోటని వారి ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. ఈకార్యక్రమంలో టౌన్‌అధ్యక్షులు పిడమర్తి రమేష్, మాజీకన్వీనర్ రామ్‌జీ, సొసైటి మాజీ చైర్మన్ సుజ్ఞాన ప్రసాద్, ముల్కనూరు గ్రామశాఖ అధ్యక్షులుడి.రాజా, జిల్లా నాయకులు ఆళ్ళ సాంబశివరావు, కత్తిసత్యం, గరికపాటి కోటేశ్వరావు, జిత్తు అగ్రవాల్, మృదులాకర్ శివాజీ, తదితరులున్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):



ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం లభించింది. ఈ మేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా కేంద్రంలో అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ వార్షికోత్సవంలో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మాట్లాడుతూ రాబోయే భావితరాల కు ప్రకృతిని అందించడానికి మొక్కలు నాటి వాటికి ట్రీగార్డులు ఏర్పాటు చేసి నీరుపోసి సంరక్షించాలన్నారు. రాఖీ కట్టు మొక్కను పట్టు, ప్లాస్టిక్ కవర్లు వద్దు చేతి సంచులు ముద్దు తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టి వినూత్నరీతిలో ప్రచారాలు నిర్వహించానన్నారు. గత 16సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషికి గాను విశిష్టత సేవారత్న పురస్కారం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల స్వచ్ఛంద సేవాసంస్థల ట్రస్ట్‌ల చైర్మన్‌లు, సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మోడల్ స్కూల్ విద్యార్థినులు

మరిపెడ, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):



పురిమళ్ల ఫౌండేషన్, అక్షరాల తోవ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పుస్తక సమీక్షలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినిలు ప్రతిభ కనబర్చి అవార్డు అందుకున్నారు. సాహిత్యంపై మక్కువతో తెలుగు ఉపాధ్యాయులు నాగమోహన్ యెలిశాల ప్రోత్సహంతో పెన్ కౌంటర్, చైతన్య దీపాలు పుస్తకాలపై విద్యార్థినిలు రాసిన పుస్తకాలు పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్నాయి. ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థినిలు నందిగామ స్వరూప, జి.లక్ష్మీ, నందినిలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందున పౌండేషన్ నిర్వాహకులు అవార్డులు అందజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్ రుబ్బానా, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):

మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ వెంకన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావు తదితరులు ఉన్నారు.



# గ్రామంలో హైవోల్టేజీ లైట్ల వెలుగులు

*దంతాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే డా.రామచంద్రునాయక్ సహాకారంతో మండలంలోని దాట్ల గ్రామంలో రూ.7లక్షల ప్రత్యేక నిధులనుండి లైట్ల సౌకర్యం ఏర్పాటుగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిటీసీ కొమ్మినేని సతీష్ టెంకాయ కొట్టి పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటోస్టాండ్, కొత్త బజారు, శివాలయం, రచ్చబండ వంటి ముఖ్యమైన ప్రధాన కూడల్లల్లో ఏర్పాటు



చేసినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే నిదుల నుండి ఇచ్చిన రూ.15లక్షల పనులను పూర్తిచేయగా, సిడిఎఫ్ నిదుల నుండి పాఠశాల మూత్రశాలలు, ప్రవారిగోడ నిర్మాణం కొరకు రూ.10లక్షలు మంజూరి ఇచ్చారని. ఈ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఅర్ఏఈ సుగుణార్, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గుండాల ఐలయ్య, వార్డు సభ్యులు శేరి సురేష్, గ్రామ ఉపాధ్యక్షులు వీరన్న, సీనియర్ నాయకులు మద్ర శ్రీను, పాడిశెట్టి వెంకట నారాయణ, బలేశా, అశోక్, నరేష్, గుండగాని శ్రీను, కోడి శ్రీను, బషీర్, శివకుమార్, పేర్ల వెంకన్న, శివాలయం పూజారి పత్తి నాగేశ్వర్‌రావు, లైన్‌మెన్ ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా : ప్రభుత్వ విప్

*నర్సింహులపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు కష్టమొచ్చిన అదుకోవాడని సిద్దంగా ఉండి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మహబూబ్‌ఖాన్ తండ్రి మృతి చెందటంతో వారి కుటుంబంతోపాటు మండల కేంద్రానికి చెందిన షఫి, రేఖ రంగయ్య కుటుంబాలను పరమార్శించిన అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... డోర్నకల్ నియోజకవర్గంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, పార్టీ నాయకులు రవి, దస్రు నాయక్, మదు, రామకృష్ణ, వెంకన్న, రమేష్, యాకయ్య, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



వాలిబాల్ క్రీడకు ఇనుగుర్తి గ్రామం ప్రసిద్ది. వాలిబాల్ అంటేనే ఇనుగుర్తి, ఇనుగుర్తి అంటేనే వాలిబాల్ క్రీడాకారుల నిలయం, ఈ క్రీడద్వార గ్రామంలో 80మంది వాలిబాల్ క్రీడాకారులు ఉన్నతస్థానంలో ఎస్సై, డిఎస్పీతోటుపాటే నేడు భారత జాతీయ వాలిబాల్ జట్టుకు మాజీ కెప్టెన్ వ్యవహరిస్తున్న ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ ఉండటం విశేషం. ఈ క్రమంలో వాలిబాల్ క్రీడల్లో రాణిస్తూ ఎక్కడెక్కడో ఉంటున్న క్రీడాకారులందరూ ఆదివారం జడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో డిఎస్పీ కందునూరి నాగయ్య అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోగా జాతీయ వాలిబాల్ భారత మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ హాజరై క్రీడల ప్రాముఖ్యతను యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కందునూరి వెంకన్న, వద్దిరాజు పెద్ద వెంకన్న, హుస్సేన్, బొబ్బిలి వెంకన్న, కన్నా సాంబయ్య, వరుపాటి రాజేందర్, కుమారస్వామి, మైబురెడ్డి, ఒద్దిరాజు గీత, లత, బాగ్యమ్మ, సుధారాణి, ఉమలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల అడ్‌హక్ కమిటీ ఎన్నిక

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులందరూ కలిసి మండల కేంద్రంలోని వద్దిరాజు నారాయణ పార్కులో ఆదివారం అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షులుగా గండు నాగన్న, ప్రధాన కార్యదర్శిగా కందాల రంగన్న, కోశాధికారిగ కూటికంటి మధు, ఉపాధ్యక్షులుగా మామిడి శోభన్, లింగాల నర్సయ్య, గుండ్రపల్లి శ్రీనివాసన, గుజ్జునూరి వెంకన్న, సంయుక్త కార్యదర్శిగా కాల్నా ని ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా దీకొండ వెంకన్నలతోపాటు పలువుర్నీ ఎన్నుకున్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం : సిపిఎం

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గునిగంటి రాజన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం గ్రామశాఖ మహాసభను గంజి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పడి 2సంవత్సరాలు కావస్తున్నా మండల కేంద్రంతో తహశీల్దార్ కార్యాలయం తప్ప మరే కార్యాలయాలు ఏర్పాటు చేయదకపోవడం పట్ల ప్రభుత్వ చిత్తశుద్దిని ప్రశ్నించారు. అనంతరం మండల సిపిఎం నూతన కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు, యాకుబ్‌రెడ్డి, మండల కార్యదర్శులు పెరుమాండ్ల తిలక్, మోడెం వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా వాగంటి కిషన్, కావటి నర్సయ్య, మండల కార్యదర్శి జెల్ల జయరాజు, ఉప్పలయ్య, యాకయ్య, జంపయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బాధితునికి ఎమ్మెల్యే పరామర్శ

*చిన్నగూడూరు, సెప్టెంబర్29, ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన సుదగాని వెంకటయ్యను కొందరు దుండగులు నక్సల్స్ అంటూ బేదిరించి డబ్బులు వసూలు చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ బాధితుడు వెంకటయ్యను కలిసి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎస్సైతో మాట్లాడి బాధితునికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, బత్తెం రమేష్, శ్రీను, జీవన్, ఉప్పలయ్య, రవి తదితరులు ఉన్నారు.

## పరిరక్షణ ఫోరం జిల్లా ఇంచార్జీగా కుమారస్వామి

*తొర్రూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ జిల్లా ఇన్చార్జిగా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దొనికెన కుమారస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు అందించారు. బడి బయట ఉన్న బాలలను పాఠశాలల్లో చేర్పించడం, వారి హక్కులను కాపాడడం కోసం బాలల హక్కుల పరిరక్షణ ఫోరం పనిచేస్తోంది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలను నిరోధించడం, బాలలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని కుమారస్వామి తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేవులా నాయక్‌కు ఘన నివాళ్ళు

*తొర్రూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ తండ్రి కేవులా నాయక్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. కాగా ఆదివారం దశదిన కార్యక్రమానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిషన్ నాయక్, జాటోత్ సాయి కృష్ణ, గజ్జెల వినోద్ రెడ్డిలు, హాజరై బీనోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీతామాలక్ష్మి దంపతులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. అనంతరం కేవులా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి అమీర్, పెండోట కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక తరలిస్తే కేసులు

*నర్సింహులపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని కౌసల్యాదేవిపల్లి, గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 10ట్రాక్టర్లను సీజ్‌చేసినట్లు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్ అన్నారు. ప్రశాంతి మండల సమాఖ్య కార్యాలయంలో ఆదివారం 15వ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా వ్యాపార వేత్తలుగా తయారై ఆర్థికంగా భలోపేతం కావాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలను భలోపేతం చేసేవిధంగా ప్రతి మహిళా కృషి చేయాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. ఈ



కార్యక్రమంలో అన్నారపు లలిత, మండల సమాఖ్య కార్యదర్శి బోడకుంట్ల రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు పద్మ, బాబు, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం బలహీన వర్గాలు ఉద్యమించాలి



*గుండాల ప్రభాతవార్త:*

మహాత్మ జ్యోతిరావు పూలే, మహాత్మ సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పూలే విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ నల్ల సోమల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తుల ఆశయాలను భావితరాలకు వివరించేందుకు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని నిర్మాణ కమిటీ బాధ్యతలను తీసుకున్నారు. ఇందులో నిర్మాణ కమిటీ చైర్మన్ గానల్ల సోమల్లయ్య, కన్వీనర్ ఈరసరపు యాదగిరి గౌడ్‌తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి, నిర్వాహణ కమిటీసభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, కుసుమని హరిచంద్ర, సూదగాని రామచంద్రయ్య గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, చిందం ప్రకాష్, నల్ల సుభాష్, దేవనబోయిన లింగయ్య, పొడిచేటి వెంకన్న, కొడపర్తి భాస్కర్, మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, మాదరబోయిన శ్రీనివాస్, జంపాల కొమురయ్య, గడ్డమీది మహోదయ, వల్లందాసు ప్రభాకర్, దేవనబోయిన ఐలయ్య, మజ్జిగ రమేష్, అన్నెపర్తి యాదగిరి, అంబాదాస్, విజయ్ కుమార్, కొండల్ రావు, చిప్పలపల్లి సోమన్న, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పట్టాలిచ్చిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లికి చెందిన 700 సర్వే నెంబర్లో ప్రభుత్వం 105 మంది ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చారు. ప్లాట్లుగా మార్చి ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడంతో పట్టాలు పొందిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తారకరామ నగర్ 12వ శాఖ వమా సభ కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కాలేదని, కాలేనిపై పాలకుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని, ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బండెల ఎల్లయ్య, సభ్యులు మామిడి భారతమ్మ, వల్దాస్ జంగమ్మ, మద్దెబోయిన సుందరయ్య, తూర్పుంటి నరసమ్మ, బండారి నవనీత పాల్గొన్నారు.

## సంగ్య తండాలో మద్యపాన నిషేధం చేసిన తండా వాసులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలంలోని సంత్య తండా ప్రజలు ఆదివారం నుండి మద్యపాన నిషేధం చేస్తున్నట్లు తీర్మానం చేశారు. తండాలో మద్యం అమ్మరాదని, మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనుకబడి పోతున్నారని, ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో చిందర బంధమవుతున్నాయని, మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడశాల్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన తండా ప్రజలు ఇలాంటి పరిస్థితి మరొక ఇంటికి రావద్దని తండాలో సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు వారి సహకారంతో తండాలో యువకులు, ప్రజల సమక్షంలో బహిరంగంగా ర్యాలీ నిర్వహించారు. తండాలోని బెల్టు షాపులకు సూచనలు అందజేశారు. ఈ నిర్ణయాన్ని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలకు అర్హులు అవుతారని, మద్యం అమ్మినచో లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీన్మార్ మల్లన్న

**-రెడ్డిజాతినిఅవమానించడంఎమ్మెల్సీకిసబబు కాదు-ఈడబ్ల్యూఎస్ పథకంపై తప్పుగామాట్లాడడంపై కోర్టునుఆశ్రయిస్తాం**

**-రెడ్డి జేపసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ-రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డిస్పష్టీకరణ**

*రాజాపేట ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడుతూ.. రెడ్డి జాతిని అవమాన పరుస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే విధానాలపై రెడ్డి జేపసీ ఏర్పాటు చేసి త్వరలో కోర్టును ఆశ్రయిస్తామని రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డి స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ వివిధ పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం రెడ్డి కులాల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొనసాగుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే విషయాన్ని సోమిరెడ్డి గుర్తు చేశారు. రెడ్డి ఓట్ల, నాయకుల సహకారంతో గెలిచినర ఎమ్మెల్సీ పదవికు రాజీనామా చేయాలని ఆయన కోరారు. రెడ్లకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన హెచ్చరించారు.

# సామాన్యులకు బిగ్‌షాక్..

**కల్లూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

సామాన్యులకు మరోసారి బిగ్‌షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై రూ. 20 నుండి 45 వరకు, వెల్లుల్లి కిలో రూ. 300 నుంచి 360, అల్లం కిలో రూ. 100 నుంచి రూ. 150, ఎండు మిర్చి రూ. 200 నుంచి రూ. 240కు, పెసరపప్పు రూ. 150, మినపప్పు రూ. 135, కందిపప్పు రూ. 150 నుంచి రూ. 175కు పెరిగాయి.విలవిలలాడుతున్నారు.

## జర్నలిస్టులకు అండగా.. ప్రెస్ క్లబ్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు దండు కృష్ణ, సురుపంగ కుమార్‌లను కలిసి ఆదివారం యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ సొసైటీ నుండి ఒక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి గంధ మల్ల రాజు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న సభ్యులను ఆదుకోవడానికి ప్రెస్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఆరే కుమార్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కూరెళ్ళ మల్లేశం చారి, లక్ష్మీనారాయణ చారి, భువనగిరి కిషన్, షానూర్ బాబా, నిమ్మల సురేష్ గౌడ్, గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం లాప్ప నాయక్ తండ గ్రామ పంచాయతీలో నరేంద్ర మోదీ పరిపాలన పథకాలకు ఆకర్షితులై యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దీరావత్ మాంగ్య నాయక్, రిటైడ్ బ్యాంకు ఉద్యోగి దీరావత్ మోతీలాల్ నాయక్ బీజేపీ పార్టీలో చేరినట్లు బీజేపీ శ్రేణులు తెలిపారు.

## ఎంఈఓ చంద రమేష్‌కు డిసిఈపీ బుస్స రమేష్ సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్‌ను శనివారం డిసీఈబీ అధికారి బుస్స రమేష్ సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తదితరులు ఉన్నారు. శాలువా పూలమాలలతో బుస్స రమేష్ సత్కరించారు.



# మంచినీటి చెరువు కలుషితంపై కొనసాగుతున్న నిరసనలు







**మొదటిపేజీ తరువాయి**

రాయపర్తి మండలంలోని రాయపర్తి గ్రామం అతిపెద్ద గ్రామం అని, గ్రామంలో ఐదుచెరువులు ఉండడంతో ఇక్కడ వరిపంట సాగు అధికంగా గ్రామంలోని మైలారం పెద్దచెరువును ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కింద రిజర్వాయర్గా చేయడంతో నీటి లభ్యత పుష్కలం అని తెలిపారు. అలాంటి వనరులలో ఒకటి "మంచినీళ్ల చెరువు" ఒకటి అన్నారు. దాదాపు 500ఎకరాల ఆయకట్టుగల ఈ చెరువు గ్రామానికి తలాపున ఉండడమే కాకుండా పేరుకు తగినట్లుగా గ్రామానికి తాగునీటి చెరువుగా పూర్వకాలం నుంచి సేవలు అందిస్తుందన్నారు. ఈ చెరువు నీటి సాంద్రత స్పెసిఫిక్గా గ్రావిటీ ఎంతో తక్కువ ఉండడంచేత నీటి రుచిలోను సుచిలోను నలుదిశల వాసికెక్కిందన్నారు. హైదరాబాద్ ఉస్మాన్ సాగర్ చెరువు నీటి కన్నా రెండుశాతం తక్కువ ఉండేదని, అందుకని అక్కడినుంచి కొందరు ఈ నీటిని తాగేందుకు తీసుకుని పోయేవారని పూర్వీకులు తెలిపేవారన్నారు. ఆడవారు తమ బతుకమ్మ పండుగను ఈ చెరువువద్దనే ఆడుకునేవారని, అక్కడనే తమ దాహార్తిని తీర్చుకునేవారు అన్నారు. రాయపరినత మండలం వరంగల్ జిల్లాకు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అది ఖమ్మం వరంగల్ హైవేపైన ఉండడంతో వ్యాపార వనరులు వివిధ వ్యాపారాలు ఏర్పడ్డాయి. ఇది ఒక బిజినెస్ సెంటర్గా మారిందన్నారు. ఈ క్రమంలోనే ఒక వ్యాపార వేత్త, రాజీకయ నాయకుడిగా చలామణి అవుతూ తన వ్యాపార విస్తరణలో కోళ్ల పరిశ్రమను మంచినీటి చెరువు తలపైన పెట్టారనాననరు. మంచినీళ్ల చెరువుపైన ఉన్న భూమిని కొనుగోలు చేసి అందులోపెద్దఎత్తున కోళ్ల పరిశ్రమను హెచరీస్ను ఏర్పాటు చేశారన్నారు. కానీ అందులో నుంచి వెలువడే వ్యర్థాలు నేరుగా మంచినీళ్ల చెరువు లోనే విసర్జిస్తునాననరు. దీంతో మంచినీళ్ల చెరువు తాగడానికి కాదుకదా వ్యవసాయానికి కూడా అక్కరకు రాకుండా పోతున్నదని, ప్రతీరోజు విషరసాయనాలు





విడుదలవుతూ అందులో కాళ్లు చేతులు పెట్టినా చర్మవ్యాధులు వస్తున్నాయని తెలిపారు. గతకొన్నేళ్లుగా దీనిపై చేస్తున్న ఫిర్యాదులు, దరఖాస్తులు అన్ని బుట్టదాఖలు అవుతున్నాయని తెలిపారు. చెరువులో కలుస్తున్న పొల్యూషన్స్ గురించి వార్తాపత్రికల్లో కూడా ప్రచురిస్తున్నా కూడా కనీసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారుకూడా విచారణ జరిపించకపోవడంతో అధికారుల పనితీరు ఎలా ఉందో చెప్పవచ్చునన్నారు. ఇప్పటికైనా వార్తాకథనాలు రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ చేస్తున్న అప్పీల్ను అధికారులు, ఉన్నతాధికారులు సంబంధించిన భారీ పరిశ్రమల శాఖ మంత్రి తమ రాయపర్తి మంచినీటి చెరువును దుర్గంధ వ్యర్థాల నుంచి కాలుష్య కోరలనుంచి రక్షించి ప్రజా అవసరాలను కాపాడాలని కోరుతున్నామన్నారు.

**- మంచినీళ్ల చెరువులో దిగుబడి భాగుండేది..: పిల్లి కొమురయ్య,చెవు యాకయ్య (మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాయపర్తి అధ్యక్ష,కార్యదర్శులు)**

మంచినీళ్ల చెరువులో ఇంతకుముందు దిగబడి బాలా ఉండేది. గత ఐదారు సంవత్సరాల నుంచి చేపలు కొని తెచ్చుకొని చెరువులో పోయడం, వర్షాలు రాగానే వ్యర్థాలు కలవడం చేపలు చనిపోవడం నిత్యకృత్యంగా మారింది. దీంతో మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నష్టపోయి వలసపోవడం జరుగుతుంది. ఇప్పుడు ఆ చెరువులో చేపలు పోయడమే కష్టమైంది. అన్నిరకాలుగా ఇలాంటి నష్టం జరుగుతున్నందున కోళ్లఫారంను మూసివేసి మత్స్య కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. అదేవిధంగా జిల్లా ఎఫ్డీఓ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ కూడా ఒక్కసారి మంచినీళ్ల చెరువును సందర్శించి పరిశీలించాలి. కార్యక్రమంలో రాయపర్తి పట్టణ యువకులు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, పర్యావరణ హితం కోరే రావుల భాస్కర్, రైతులు రాయపర్తి పరిరక్షణ కమిటీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## దసరా వేడుకలు నిర్వహించేది ఎలా..?

### పంచాయతి పాలకవర్గాలు లేని లోటు

### గ్రామాల్లో మొదలైన చర్చలు

**గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం ప్రత్యేక పరిస్థితుల్లో బతుకమ్మ, దసరా వేడుకలు నిర్వహించుకోవాల్సిన వాతావరణం గ్రామాల్లో నెలకొని ఉంది. పంచాయతి పాలకవర్గాల గడువు ముగిసి తొమ్మిది మాసాలుగా ప్రత్యేకాధికారుల పాలనలో ఉన్న గ్రామాల్లో ఈ వేడుకల నిర్వహణ ఏవిధంగా జరగాలోనన్న చర్చకు తెరలేసింది. ప్రతి సంవత్సరం అన్ని గ్రామాల్లో బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఆయా పంచాయతి పాలకవర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేవారు. ఇందుకవసరమైన వ్యయాన్ని భరించడంతో పాటు అన్ని కార్యక్రమాలను పాలకవర్గమే పర్యవేక్షించే పరిస్థితులు ఉండేది. సర్పంచ్లు స్వయంగా ముందుండి ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రయత్నించేవారు. మరో మూడు రోజుల్లో బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానుండగా అక్టోబర్ 11, 12 తేదీల్లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకొరకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఈ సంవత్సరం పంచాయతి పాలకవర్గాలు అందుబాటులో లేకపోవడంతో ఉత్సవాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న స్థితిలో ఉన్న గ్రామపంచాయతిల్లో ప్రత్యేకాధికారులు ఈ వేడుకలవైపు దృష్టి సారించే పరిస్థితి లేదు. అయితే ఎలాగైనా ఈ పండుగల పరంపర, ఆనవాయితీని కొనసాగించడం గ్రామాల్లో అనివార్యం కాగా ఆయా గ్రామాల ప్రజలే ఈ ఉత్సవాల నిర్వహణపై దృష్టి సారిస్తున్నారు. నిర్వహణ వ్యవహారంపై సమావేశమై చర్చించుకుంటున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కులసంఘాల పెద్దలను ఇందులో భాగస్వాములను చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సద్దుల బతుకమ్మ రోజు ఆ వేడుక నిర్వహించే ఘాట్ల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అదే విధంగా ఆ తెల్లవారి దసరా వేడుకల నిర్వహణ కొరకు గ్రామాల బొడ్రాయిలవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. వీటన్నింటికి అయ్యే వ్యయాన్ని భరించి ముందుకు నడిపించేందుకు సర్పంచ్లు, పాలకవర్గం ఈసారి అందుబాటులో లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలే కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. కొన్ని చోట్ల పంచాయతి ఎన్నికల్లో ఆశావహులుగా ఉన్నవారిపై గ్రామస్తులు దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగా మండలంలోని మట్టెవాడ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు సమావేశమై పండుగల నిర్వహణ గురంచి చర్చించినట్లు తెలిసింది. ఇక మరికొన్ని గ్రామాల్లో అక్కడి పంచాయతి కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇప్పటికే బతుకమ్మఘాట్ల వద్ద ఏర్పాట్లకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. ఇక ప్రతి సంవత్సరం అత్యంత వైభంగా సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలు నిర్వహించే గూడూరు మండల కేంద్రంలో వీటి నిర్వహణ ఈసారి మరింత ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి సంవత్సరం పెద్ద మెత్తం వెచ్చించి ఈ వేడుకలను విజయవంతం చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ ఉత్సవానికి పాకాల వాగు సమీపంలోని ఘాట్ వద్ద స్వయంగా పంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలోనే భారీ ఏర్పాట్లు చేసేవారు. దసరా వేడుకల నిర్వహణకు సంబంధించి కూడా గ్రామపంచాయతి నుండి పెద్ద మొత్తంలో ఆర్థికసాయమందిస్తూ నిర్వాహకులకు సహకరించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. అయితే ఈ సారి ఆ పరిస్థితి లేకపోవడంతో ఉత్సవాల నిర్వహణపై చర్చ ప్రారంభమైంది. ఇందు కొరకు ఈనెల 30న గ్రామస్తుల సమక్షంలో చర్చించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఈ దిశగా పంచాయతి కార్యదర్శి ఆధ్వర్యంలో ఆరోజు గ్రామపంచాయతి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పట్టణ వాసులను ఆహ్వానించినట్లు తెలిసింది. మొత్తానికి ఈ సంవత్సరం దసరా వేడుకలకు పంచాయతి పాలకవర్గాలు అందుబాటులో లేకపోవడంతో వాటి నిర్వహణ కొంత ఇబ్బందికరంగానే మారిందని చెప్పవచ్చు.

## స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



కాళేశ్వరం, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు ఆది వారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు వేదపండితులు ప్రధాన ద్వారం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. కలెక్టర్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చన అనంతరం దంపతులను ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ శేష వస్త్రములు అందజేశారు. అర్చకులు వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

